వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 12 అక్టోబర్ 2025 16 పేజీలు




# ఎంచగూడెంలో విషాదం...



ఇద్దరు చిన్నారులు బావిలో పడి మృతి 2లో




- కాంట్రవర్సీకి కేరఫ్ కొండా దంపతులు
- మేడారంలో టెండర్ల వార్
- మంత్రుల మధ్య మేడారంలో టెండర్ల చిచ్చు
- పొంగులేటి,కొండా సురేఖల మధ్య కోల్డ్ వార్..?
- మేడారం జాతర 71 కోట్ల టెండర్లే వివాదమని మీడియాలో చర్చ
- ఆరోపణలపై స్పందించని మంత్రి పొంగులేటి.. కొండా సురేఖ
- 71 కోట్ల టెండర్ల లొల్లిపై హైకమాండ్‌కు ఫిర్యాదు
- టెండర్ల లొల్లిపై కమలనాదుల కన్ను

2లో

మంత్రి కొండా సురేఖ ఎప్పుడు కాంట్రావర్సీతో రాష్టంలో చర్చకు దుమరం లేపుతుందనే చర్చ నడుస్తుంది. మొన్నటికి మొన్న జిల్లా ఎమ్మెల్యే లతో వైరుధ్యం.. నేడు పొంగులేటి పై కంప్లైంట్ ఎప్పటికి ఎదో చర్చకు తెరలేపడం జిల్లా ప్రజలు కాంగ్రెస్ రాజకీయాలపై విసుకుంటు న్నారు. ఆదివాసీల ఆరాధ్య దైవం మేడారం సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మునుపెన్నడూ లేని విధంగా అత్యధికంగా నిధులు కేటాయించిన విషయం తెలిసిందే. ఇదే కాకుండా మేడారం మాస్టర్ ప్లాన్ కి, శాశ్వత అభివృద్ధి పనులకు, గద్దెల విస్తరణ కు కూడా అధిక మొత్తంలో నిధులు కేటాయించారు. మేడారం మాస్టర్ ప్లాన్, గద్దెల విస్తరణ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి సెప్టెంబర్ 23వ తేదీన మేడారంలో అశేష జనావాహిని మధ్య మేడారం జాతర నిర్వహణ అత్యంత ఘనంగా, ప్రపంచం మెచ్చే విధంగా నిర్వహిస్తామని సభాముఖంగా అన్నారు.

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో
ప్రభాత వార్త



# నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ ధ్యేయం : మంత్రి సీతక్క

**గుత్తి కోయ గూడెల్లో ప్రాథమిక పాఠశాల భవనాల ప్రారంభోత్సవం** 2లో

**ములుగు జిల్లా బ్యూరో, ప్రభాతవార్త :** నాణ్యమైన విద్యను అందించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలం లోని కొండపర్తి క్రాస్ చేన్నాపురం తోగు వద్ద 3 లక్షల నిధులతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనాన్ని, లవ్వల స్టేజి జలగలంచ వద్ద 3 లక్షల నిధులతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనాన్ని మంత్రి ధనసరి సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్‌లతో కలిసి ప్రారంభోత్సవం చేశారు.

# తెల్లబోతున్న పత్తి రైతులు

## సీసీఐ ఆధ్వర్యంలో ప్రారంభం కాని కొనుగోలు కేంద్రం

## దళారులకు విక్రయిస్తూ నష్టపోతున్న పత్తి రైతులు

**పరకాల ప్రభాత వార్త :** ఆరుగాలం కష్టపడి పంట పండించిన పత్తి రైతులు తెల్లబోతున్నారు. నష్ట పోకుండా చూస్తామని గొప్పలు చెప్పిన అధికారుల మాటలు నెరవేరడం లేదు. సీసీఐ అధికారులు పత్తిని కొనకుండా కొర్రీలు పెడుతున్నారు. చేసేదీ లేక రైతులు ప్రైవేటు కొనుగోలు దారులను ఆశ్రయిస్తే, మద్దతు ధర రాక తీవ్రంగా నష్ట పోతున్నారు.

2లో



# టెండర్ల రగడ...

మళ్ళీ తెరమీదికి మంత్రి సురేఖ...

కాంట్రవర్సీ కి కేరఫ్ కొండా దంపతులు.

మేడారంలో టెండర్ల వార్.

మంత్రుల మధ్య మేడారంలో టెండర్ల చిచ్చు.

పొంగులేటి,కొండా సురేఖల మధ్య కోల్డ్ వార్..?

మేడారం జాతర 71 కోట్ల టెండర్లే వివాదమని మీడియాలో చర్చ

ఆరోపణలపై స్పందించని మంత్రి పొంగులేటి.. కొండా సురేఖ

71 కోట్ల టెండర్ల లొల్లిపై హైకమాండ్‌కు ఫిర్యాదు..

టెండర్ల లొల్లిపై కమలనాదుల కన్ను.

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.**



మంత్రి కొండా సురేఖ ఎప్పుడు కాంట్రావర్సీ పిర్యాదులతో రాష్టంలో చర్చకు దుమరం లేపుతుందనే చర్చ నడుస్తుంది.మొన్నటికి మొన్న జిల్లా ఎమ్మెల్యేలతో వైరుద్యం.. నేడు పొంగులేటి పై కంప్లైంట్ ఎప్పటికి ఏదో చర్చకు తెరలేపడం జిల్లా ప్రజలు కాంగ్రెస్ రాజకీయాలపై విసుకుంటున్నారు. ఆదివాసీల ఆరాధ్య దైవం మేడారం సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మునుపెన్నడూ లేని విధంగా అత్యధికంగా నిధులు కేటాయించిన విషయం తెలిసిందే.ఇదే కాకుండా మేడారం మాస్టర్ ప్లాన్ కి, శాశ్వత అభివృద్ధి పనులకు, గద్దెల విస్తరణకు కూడా అధిక మొత్తంలో నిధులు కేటాయించారు.మేడారం మాస్టర్ ప్లాన్,గద్దెల విస్తరణ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి సెప్టెంబర్ 23వ తేదీన మేడారంలో అశేష జనావాహినిమధ్య మేడారం జాతర నిర్వహణ అత్యంత ఘనంగా, ప్రపంచం మెచ్చే విధంగా నిర్వహిస్తామని సభాముఖంగా అన్నారు. ఈ క్రమంలో అంకితభావంతో పనిచేసే బృందం ఏర్పాటు చేయాలని మంత్రులకు, అధికారులకు సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ ప్రకటన చేసి 20 రోజులు కూడా గడవకముందే మేడారం జాతర కి సంబంధించిన 71 కోట్ల టెండర్ల నిర్వహణపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిల మధ్య టెండర్ల లొల్లి తారాస్థాయికి చేరిందని మీడియాలో విస్తృత చర్చ జరుగుతోంది.రూ.71 కోట్ల విలువైన జాతర టెండర్ పనుల కేటాయింపులో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జోక్యం అధికంగా ఉందని మంత్రి కొండా సురేఖ, కొండ మురళి దంపతులు కాంగ్రెస్ హైకమాండ్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది.దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్నప్పటికీ, తన శాఖ పరిధిలోని జాతర పనుల్లో పొంగులేటి శ్రీనివాసరెడ్డి అడ్డంగా జోక్యం చేసుకుంటున్నారని కొండా సురేఖ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు మీడియా వర్గాల్లో చర్చ జరుగుతోంది. రూ.71 కోట్ల విలువైన ఈ టెండర్ పనులను పొంగులేటి తన వర్గానికి చెందిన కాంట్రాక్టర్లకు ఇప్పించేందుకు ప్రయత్నిస్తున్నారని సురేఖ, మురళి దంపతులు హైకమాండ్‌కు వివరించినట్లు సమాచారం. ఇది శాఖాపరమైన పెత్తనం కిందికి వస్తుందని, దీనిపై చర్యలు తీసుకోవాలని వారు అధిష్టానాన్ని కోరినట్లు తెలుస్తోంది.ఈ పరిణామంపై మంత్రి కొండా సురేఖ ముఖ్యమంత్రికి కూడా ఫిర్యాదు చేసినట్లు సమాచారం.జాతర నిర్వహణ అనేది దేవాదాయ శాఖ పరిధిలో ఉన్నందున, ఇతర మంత్రుల అనవసర జోక్యం వల్ల పనుల్లో పారదర్శకత లోపిస్తుందని,ఆలస్యమయ్యే అవకాశం ఉందని సురేఖ ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.రెండు కీలక శాఖల మంత్రుల మధ్య తలెత్తిన ఈ వివాదం రాష్ట్ర ప్రభుత్వానికి తలనొప్పిగా మారే అవకాశం ఉంది. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రుల మధ్య అధికారం, పనుల కేటాయింపుల విషయంలో నెలకొన్న ఈ అంతర్గత పోరు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.మేడారం జాతర పనుల్లో ఏకపక్ష నిర్ణయాలు జరుగుతున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో, దీనిపై సీఎం రేవంత్ రెడ్డి ఏ విధంగా స్పందిస్తారు, అధిష్టానం ఈ వివాదాన్ని ఎలా పరిష్కరిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. ఈ వివాదంపై కమలనాథులు కూడా ఓ కన్నేసినట్లు తెలుస్తోంది.కోట్ల రూపాయలను మేడారం జాతర అభివృద్ధి కేటాయించి వంద రోజులలో జాతర అభివృద్ధి పనులు పూర్తి చేయాలన్న సీఎం రేవంత్ రెడ్డి సంకల్పం నెరవేరేనో లేదో వేచి చూడాలి.

## నాణ్యమైన విద్యను అందించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం : మంత్రి సీతక్క

గుత్తి కోయ గూడెల్లో ప్రాథమిక పాఠశాల భవనాల ప్రారంభోత్సవం



**ములుగు జిల్లా బ్యూరో, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** నాణ్యమైన విద్యను అందించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.శనివారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలం లోని కొండపర్తి క్రాస్ చేన్నాపురం తోగు వద్ద 3 లక్షల నిధులతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనంను, లవ్వల స్టేజి జలగలంచ వద్ద 3 లక్షల నిధులతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనంను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పి.ఓ. చిత్ర మిశ్రా, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జలగలంచ, చేన్నాపురం తోగు గుత్తి కోయ గూడెం రిజర్వ్ ఫారెస్ట్ లో ఉండటం ద్వారా కొన్ని సమస్యలు ఉత్పన్నమవు తున్నాయని అయినప్పటికీ గుత్తి కోయ పిల్లలకు చదువు అందించాలనే ముఖ్య ఉద్దేశంతో ప్రాథమిక పాఠశాలలను నిర్మించి ప్రారంభించడం జరిగిందని తెలిపారు. త్వరలోనే అందరికీ సోలార్ లైట్స్ ఏర్పరచడం జరుగుతుందని దాదాపు ఈ 53 గుత్తి కోయ హాబిటేషన్లో సర్వే నిర్వహించి సోలార్ విద్యుత్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. జలగలంచ ప్రాంతం రహదారికి పక్కనే ఉన్నందున పిల్లల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని పిల్లలను ఎట్టి పరిస్థితుల్లో రోడ్డు వైపు వెళ్ళనివ్వకుండా చూడాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ పాఠశాలల ఏర్పాటులో సహకరించిన జిల్లా అధికారులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. అనంతరం గుత్తి కోయ చిన్నారులతో మంత్రి ముచ్చటించడంతో చిన్నారుల్లో ఉత్సాహం ఉప్పొంగింది.ఈ కార్యక్రమంలో డి పి ఓ దేవ్ రాజ్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంచగూడెంలో విషాదం...

### ఇద్దరు చిన్నారులు బావిలో పడి మృతి

**కొత్తగూడ అక్టోబర్ 11 ప్రభాత వార్త :** మండలంలోని ఎంచగూడెం గ్రామంలో ఇద్దరు పిల్లలు మృతి చెందడంతో విషాదం చోటుచేసుకుంది. దసరా పండగ సందర్బంగా ఎంచగూడ గ్రామానికి చెందిన ఇటికాల నర్సయ్య స్వాతి దంపతుల కుమారుడు రిథిక్ (10) నర్సయ్య సోదరి అనిత శ్రీనివాస్ దంపతుల కుమారుడు జతిన్(9) అమ్మమ్మ ఇంటికి వచ్చాడు. కుటుంబ సభ్యులు అందరు వారి బంధువులు చనిపోవడంతో వేరే గ్రామానికి వెళ్లారు. వీరు ఇద్దరు ఇంటివద్ద ఉన్నారు. ఇంటి పక్కనేఉన్న వ్యవసాయ బావి వద్ద బహిర్భూమి కి వెళ్లిన చిన్నారులు ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందారు. బావి వద్ద చెప్పులు బట్టలు ఉండడంతో గ్రామస్తులు వెతకడంతో ఇటికాల రితిక్ అనే బాలుడి మృతదేహం లభ్యమైంది. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై రాజ్ కుమార్ స్వయంగా రంగంలోకి దిగి గ్రామస్తుల సహాయం తో మరో బాలుడు జతిన్ మృతదేహం కూడా లభ్యమైంది. ఇద్దరు చిన్నారులు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్సై రాజ్ కుమార్ తెలిపారు.





## ప్రజాక్షేత్రంలోకి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి

సంఘటన్ సృజన్ అభియాన్" కార్యక్రమం లో ప్రతి ఒక్కరు పాల్గొనాలి

ఐ సి సి పరిశీలకులు డా, నరేష్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** ప్రజాసేత్రంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి "సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎఐసిసి పరిశీలకులు డా, నరేష్ కుమార్ పేర్కొన్నారు ఈ సందర్భంగా నరేష్ కుమార్ మాట్లాడుతూకాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీ సంగథన్ సృజన్ అభియాన్‌ను ప్రారంభించనున్నారు . జిల్లా కాంగ్రెస్ కమిటీలను (డిసిసిలు) శక్తివంతం చేయడం మరియు కొత్త జవాబుదారీ వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా పార్టీ స్థావరాన్ని పునరుజ్జీవింపజేయడం మరియు బలోపేతం చేయడం ఈ ప్రచారం లక్ష్యంమని ఎఐసిసి పరిశీలకులు డా, నరేష్ కుమార్ అన్నారు. ఈసందర్భంగా శనివారం టీపీసీసీ ఆర్గనైసర్, అబ్జర్వర్ గా తాజా మాజీ మున్సిపల్ ఛైర్పెర్సన్ అడువాల జ్యోతి ఇటీవలే నియామకంలో భాగంగా సంఘటన్ సృజన్ అభియాన్" కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ ఛైర్పెర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొన్నారు. ఇప్పటికే కొన్ని రాష్ట్రాల్లో ఈ కార్యక్రమం విజయవంతంగా ప్రారంభమైంది. పార్టీని గ్రామ స్థాయి వరకు విస్తరించి, ప్రతి కార్యకర్తను చురుకుగా ముందుకు తీసుకెళ్లే దిశగా ఈ అభియాన్ ముందడుగు వేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలలో టి పి సి సి వైస్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్, ఎమ్మెల్సీ విఠల్, టి పి సి సి వైస్ ప్రెసిడెంట్ ఆత్రం సుగుణ, బి సీసీ విశ్వ ప్రసాద్ రావు, బాలేష్ గౌడ్, మల్లేష్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, పిసిసి కోఆర్డినేటర్ శ్రీనివాస్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




## తెల్లబోతున్న పత్తి రైతులు

సీసీఐ ఆధ్వర్యంలో ప్రారంభం కాని కొనుగోలు కేంద్రం

దళారులకు విక్రయిస్తూ నష్టపోతున్న పత్తి రైతులు

**పరకాల ప్రభాత వార్త :**

ఆరుగాలం కష్టపడి పంట పండించిన పత్తి రైతులు తెల్లబోతున్నారు. నష్ట పోకుండా చూస్తామని గొప్పలు చెప్పిన అధికారుల మాటలు నెరవేరడం లేదు. సీసీఐ అధికారులు పత్తిని కొనకుండా కొర్రీలు పెడుతున్నారు. చేసేదీ లేక రైతులు ప్రైవేటు కొనుగోలు దారులను ఆశ్రయిస్తే, మద్దతు ధర రాక తీవ్రంగా నష్ట పోతున్నారు. నెల రోజుల ముందు ప్రారంభం కావాల్సిన కోనుగోల్లు ఇప్పటికీ ప్రారంభం కాలేదు. ప్రతి ఏటా దసరాకు ముందు కొనుగోలు ప్రారంభమైయ్యేది. అయితే ఈ ఏడాది పత్తి కొనుగోలుపై ఇప్పటికీ స్పష్టత రాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ ఏడాది ఎడతెరిపి లేకుండా భారీగా కురిసిన వర్షాలతో పత్తి పంట దెబ్బతిన్నది. దిగుబడి కూడా రైతులు ఆశించినంతగా వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. అయితే దిగుబడి అయిన పత్తిని కూడా కొనడానికి జిన్నింగ్ మిల్లులు ముందుకు రాని పరిస్థితి ఏర్పడింది. ఫలితంగా ఈ సీజన్‌లో పత్తి కొనుగోళ్లపై నీలి నీడలు కమ్ముకున్నాయి. ఒకవైపు ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలతో పంట తీవ్రంగా దెబ్బతిన్నది. మరోవైపు చేతికి వచ్చిన కాస్త పంటను కూడా కొనడానికి జిన్నింగ్ మిల్లులుకు ముందుకు రాకపోవడంతో రైతు పరిస్థితి మూలిగే నక్కపై తాటి పండు చందంగా మారింది.ప్రభుత్వం పత్తి క్వింటాకు రూ.8150 ప్రకటించింది. మద్దతు ధర ప్రకటన కాగితాలకే పరిమితమైంది. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన ధర దక్కడం లేదు. ప్రభుత్వపరంగా కొనుగోలు చేయకపోవడమే ప్రధాన కారణమన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ సీజన్‌లో ప్రతి ఏడాది పరకాలలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసేవారు. కష్టమో, నష్టమో అక్కడకు వెళ్లి రైతులు తమ పంటను అమ్ముకునేవారు. ప్రభుత్వం కొనుగోలు చేస్తుండడంతో అటు వ్యాపారులు, దళారులూ ప్రభుత్వం కంటే కాస్త ఎక్కువ ధరే చెల్లించిన పరిస్థితి ఉండేది. ప్రస్తుతం రూ.ఆరు వేలకు మించి వ్యాపారులు కొనడం లేదని రైతులు చెప్తున్నారు. రైతుల అవసరమే ఆసరాగా..ప్రభుత్వపరంగా పత్తి కొనుగోలు చేపట్టడం లేదు. పత్తి కొంటే తామే కొనాలి తప్ప ఎవరూ కొనే పరిస్థితి లేదని వ్యాపారులు అనుకుంటున్నారు. ఇదే అదనుగా బేరసారాలు సాగిస్తున్నారు. పత్తి నాణ్యంగా లేదని, తేమ ఉందంటూ వెళ్లిపోతున్నారు. మరోవైపు వాతావరణ పరిస్థితులు బాగాలేకపోవడం, పంటను దాచుకునే పరిస్థితి లేకపోవడంతో వ్యాపారులు ఇచ్చిన ధర తీసుకుంటున్నారు. సీసీఐ అక్టోబర్ చివరిలో కొనుగోలు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తోంది. ఇప్పటికే పత్తి పగలడంతో విధిలేని పరిస్థితుల్లో పత్తి ఏరుతున్న రైతులు ప్రైవేట్ వ్యాపారులకే మద్దతు ధర రాకున్నా అమ్ముకుంటున్నారు.

# ఎఫ్ఆర్ఎస్ వల్ల అన్నీ ఆటంకాలే..!

**- నివాసాలు పక్కగ్రామాల్లో.. పౌష్టికాహారం మాత్రం సొంతగ్రామాల్లో..!!**

**- కుదరదంటే సస్పెండ్‌చేపిస్తామని బెదిరింపులు**

**- అంగన్వాడీ టీచర్లను అర్థంచేసుకునేదెవరూ..!?**

*బచ్చన్నపేట, అక్టోబరు 11 ప్రభాతవార్త :*

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎఫ్ఆర్ఎస్‌వల్ల అన్నీ ఆటంకాలే............ అని సిఐటియు నాయకురాలు అంజుం ఆరోపణలు చేశారు. శనివారం వారు మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లను అర్థం చేసుకునే వారు ఎవరు.. అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎఫ్ఆర్ఎస్‌వల్ల అన్ని ఆటంకాలేనని, బ్రతుకుతెరువు కోసం పక్క గ్రామాల్లో నివసిస్తున్న లబ్ధిదారులు.... అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పౌష్టికాహారం మాత్రం సొంత గ్రామంలోనే కావాలని గొడవలు చేస్తున్నారని, అలా ఇవ్వడానికి కుదరదు అని అంగన్వాడీ కార్యకర్తలు చెప్పడం వల్ల లబ్ధిదారులు వాళ్ళకున్న హోదాల పేర్లు చెబుతూ అంగన్వాడీ టీచర్లను సస్పెండ్ చేపిస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించార. లబ్ధిదారులకు అర్థమయ్యేటట్టు చెప్పుదామని అంగన్వాడీ టీచర్లు అనడంతో లేదులేదు మాతోనే మాట్లాడాలి...... మేము చెప్పిందే మీరు వినాలి అంటూ వారి కుటుంబ సభ్యులు అంగన్వాడిసెంటర్ల పైకి గొడవలకు వస్తున్నారన్నారు. లబ్ధిదారులు అంగన్వాడీ టీచర్లను, అధికారులను విమర్శించకుండా మా సమస్యను ఒకసారి ఆలోచించి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎఫ్ఆర్ఎస్ విధానాన్ని రద్దు చేయించుకోండి అంటున్నారని, ఇటు లబ్ధిదారుల మాటలు.... పనులు త్వరగా పూర్తి చేయాలంటూ అధికారుల ఇబ్బందులు.... ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న అనేకయాప్స్ విధానాలతో ఒత్తిళ్లను తట్టుకోలేక ఆందోళనలకు గురవుతూ అనారోగ్యాల పాలవుతున్న అంగన్వాడీ టీచర్లకు రక్షణ కల్పించేవారు ఎవరూ అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే చాలా అంగన్వాడీ సెంటర్స్‌లలో ఖాళీలు ఉన్నాయని, అయినా కూడా టీచర్స్ వాళ్ళ ఫ్యామిలీల సహాయం తీసుకుని అంగన్వాడి సెంటర్లను నడిపిస్తున్నారన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను అమలు పరుస్తున్నారు. ఎఫ్ఆర్ఎస్ లేకుండా పౌష్టికాహారం ఇవ్వడానికి కుదరదని అంగన్వాడీ టీచర్లు చెప్పడంవల్ల లబ్ధిదారులు టీచర్లపైకి ఉరుములు మెరుపులు కురిపిస్తూ, భయాందోళనలకు గురి చేస్తూ బెదిరిస్తున్నారని వారు ఆరోపించారు.




## శోక సముద్ర మైన బీరెల్లి గ్రామం,,!!

**రెండోరోజు గాలించగా చెరువు లో మృతదేహం లభ్యం,,**

**చేదికందిన కొడుకు కడుపుకోత మిగిల్చాడని రోదించసాగె,,**

**గ్రామంలో నెలకొన్న విశాద చాయలు,,**

**రిస్కుటీము కృషితొ మృత దేహం లభించె,,**

*మేడారం ప్రభాతవార్త*

Oct 11 మండలంలోని బీరెల్లి గ్రామం శోకసముద్రమైంది, ఈగ్రామంలోని ఎస్టీకాలనీకి చెందిన మంకిడి పవన్ చెరువులో స్నానానికి దిగినీల్లలొ మునిగి ఈతరాక మృతిచెందాడు రిస్కు టీముబృందం రెండురోజులు గాలించగా శనివారం ఉదయం నీల్లపై తేలగా మృతదేహన్ని వెలికి తీశారు, చెతికందిన



తనకొడుకు మృతిచెంది కడుపుకోతను మిగిల్చాడని తల్లిదండ్రులు లక్ష్మయ్య లక్షి ్మలు మృతదేహంపై పడిరోదించసాగారు. ఆ కుటుంబం పేదవాల్లయినప్పటికి అన్నివర్గాల ప్రజలతొ కలిసిమెలసి ఉండేది పవన్ కూడ చదువుకున్న విజ్ఞానవంతుడు. కనిపెంచిన కొడుకు తల్లిదండ్రులను పోషించుతాడని ఎన్నో ఆశలు పెట్టుకున్నామన్నారు. ఈవిధంగా శవమై కనిపిస్తాడని ఏనాడు ఊహించలేదన్నారు. తల్లిదండ్రులు రోదిస్తుంటె గ్రామంలోని వారంతా కంటతడి పెట్టారు. రిస్కు టీము ఎంతొకృషిచేసి గాలించగా మృతదేహం లభించడం జరిగింది రిస్కుటీము కృషిఫలించిందని గ్రామంలోని వారంతా వారిసేవలను అభినంధించారు. పవన్ మృతిచెందడం స్నేహితులు ఎంతొరోదించారు. పోలీసులు పంచనామ చేసి పోస్టుమార్టం కోసం ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రికి తరలించారు, కూలినాలిచేసి తల్లిదండ్రి పిల్లలను పోషించుకునేది. ఇప్పుడు మమ్మల్ని ఎవరు ఆదుకుంటారని మృతుడి తల్లిదండ్రి కన్నీటిపర్యంతమయ్యరు. గ్రామంలోని మాజి సర్పంచులు, గ్రామపెద్దలు, మహిళలు, యువకులు తల్లిదండ్రులను ఓదార్చినారు.

## కల్లుగీత కార్మికసంఘం మండల కమిటీ ఎన్నిక

*నర్మెట, అక్టోబరు 11 ప్రభాతవార్త :*

కల్లుగీత కార్మికసంఘం నర్మెట్ట మండలకమిటీ ఎన్నిక కేజీకెఎస్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకటమల్లయ్య గౌడ్ ఆధ్వర్యంలో శనివారం నర్మెట మండలకేంద్రంలోని వెంకటేశ్వరస్వామి గుడిలో నిర్వహించిన కల్లుగీత కార్మిక సంఘం సమావేశంలో నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. మండలంలోని వివిధ గ్రామాల గౌడ సభ్యులందరూ కలిసి మండల అధ్యక్షునిగా మూల కిరణ్‌గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడు గోపగోని యాదగిరిగౌడ్, ప్రధాన కార్యదర్శిగా గోపాగోని సుదర్శన్ గౌడ్, ఉపాధ్యక్షులుగా బైరి యాదగిరిగౌడ్, బైరగొని మోహన్గౌడ్, కిష్టయ్యగౌడ్, సోషల్ మీడియా కన్వీనర్ గోపాగోని రాకేష్‌గౌడ్, ముఖ్య సలహాదారులు గోపగోని శ్రీధర్ గౌడ్, సతీష్ గౌడ్, స్వామి గౌడ్, కార్యదర్శులుగా బైరగోని యాదగిరి, గొల్లపల్లి వీరస్వామి, బైరగోని చంద్రమోళి లను ఎన్నుకున్నారు. సమావేశంలో మండలంలోని అన్ని గ్రామాల కల్లుగీత కార్మికులు పాల్గొన్నారు. అనంతరం మండల అధ్యక్షుడు మూల కిరణ్ గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఈ పదవిచ్చిన కార్మికుల అందరికీ ధన్యవాదాలు తెలుపుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను పాటిస్తూ కల్లుగీత కార్మికులకు ఎల్లవేళలా తోడుండి వారి సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు.



## గుండె పోటు తో ఒకే గ్రామంలో ఇద్దరు మహిళలు మృతి.

**పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు**

**మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం**

**మేడారం ట్రస్ట్ బోర్డు మాజీ డైరెక్టర్ చంటి భద్రయ్య**

*వెంకటాపూర్ (రామప్ప)వెంకటాపూర్*

మండల కేంద్రంలో శనివారం తెల్లవారు జామున ఇద్దరు మహిళలు గుండెపోటుతో మృతిచెందారు. మండల కేంద్రానికి చెందిన అన్నెబోయిన సరోజన (50) బానోత్ రమ (55)లు ఒకే రోజు ఇరువురు మహిళలు గుండె పోటుతో మృతిచెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఒకే గ్రామంలో ఇద్దరు మహిళలు మృతిచెందడంతో గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరై పార్థివ దేహాలను సందర్శించి నివాళులు అర్పించారు. మృతుల కుటుంబాలను బీఆర్ఎస్ పార్టీ నాయకులు సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు చంటి భద్రయ్య మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు టిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన అన్నారు. సందర్శించిన వారిలో గ్రామకమిటి అధ్యక్షులు నర్ర భద్రయ్య ,మాజీ మేడారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ చంటి భద్రయ్య ,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు రామిండ్ల రాజేందర్ , మాజీ సర్పంచులు మెడబోయిన అశోక్ , సాధ యాదగిరి ,గడ్డమీది దేవేందర్ , ఎండీ రహిమొద్దిన్ మాజీ ఎంపీటీసీలు దగ్గు ప్రభాకర్ రావు , గాజుల శ్రీనివాస్ ,సీనియర్ నాయకులు ఆకుల రామయ్య , శెట్టి శ్రీధర్ , చిగురు దేవేందర్ , మంద రవి చిట్టిమల్ల ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన టాటా మ్యాజిక్

*వెంకటాపురం,ప్రభాత వా*

వెంకటాపురం-చర్ల ప్రధాన రహదారిపై మండల పరిధిలోని వీరభద్రవరం ఆయిల్ బంకు సమీపంలో శనివారం టాటా మ్యాజిక్ వాహనం అదుపు తప్పి రహదారి పక్కనున్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ప్రమాదం సమయంలో విద్యుత్ సరఫరా కొనసాగుతున్న ప్పటికీ అదృష్టవశాత్తు షార్ట్ సర్క్యూట్ జరగలేదు. బ్రేకులు ఫెయిల్ కావడంతో వాహనం వ్యవసాయ మోటార్ లైన్ స్తంభం, ట్రాన్స్ఫార్మర్‌ను ఢీ కొట్టింది. డ్రైవర్ ఒక్కరే వాహనంలో ఉండగా కిందికి దూకడంతో స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. సమాచారం అందిన వెంటనే వెంకటాపురం విద్యుత్ శాఖ సిబ్బంది అక్కడికి చేరుకుని విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. ఈ ఘటనపై టాటా మ్యాజిక్ వాహనంపై నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.



## జమ్మికుంటలో.. లైవ్ ఫిష్ మర్చంట్‌ను ప్రారంభించిన జిల్లా కెడిసిసి బ్యాంకు వైస్ చైర్మన్.. పింగిలి రమేష్

*జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:*

కరీంనగర్ జిల్లా వ్యాపారకేంద్రమైన జమ్మికుంట పట్టణంలో శనివారం పట్టణ ప్రజలకు 24గంటలు సౌకర్యార్థం లైవ్ ఫిష్ (24గంటలు ప్రాణంతో నీటిలో ఉన్న చేవలను) విక్రయించే కేంద్రాన్ని డిసిఎంఎస్ దుకాణం సముదాయాల వద్ద కరీంనగర్ జిల్లా కెడిసిసి బ్యాంకు వైస్ చైర్మన్ పింగిలి రమేష్ చేతుల మీదుగా ప్రారంబించారు. మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన గరిగంటి సురేష్ అనే యువకుడు పట్టణ ప్రజలకు నాణ్యమైన ప్రాణంతో ఉన్న చేపలను 24గంటలు తక్కువ ధరలకు అందించాలనే ఉద్దేశంతో ఎస్ఎస్ ఫిష్ మర్చంట్‌ను ఏర్పాటు చేసినట్లు పింగిలి రమేష్ తెలిపారు. పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు వైద్యులు సూచిస్తున్నట్లుగా మాంసహారాలకన్న ముఖ్యంగా ఉమేగా త్రి ఫ్యాట్ పోషకాలను ఉన్న ప్రకృతి సిద్దంగా లభించే చేపల మార్కెట్ లైవ్ ఫిష్‌ను అందించాలన్న సంకల్పంతో సురేష్ ముందుకు వచ్చాడని రమేష్ వెల్లడించారు.

వార్త VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

SITUATION VACANT

★ HANAMKONDA హొటల్ లో పని చెయ్యుటకు వర్కర్స్ & డైలీ వర్కర్స్ కావలెను 98480 73605.

(Ro.No.25635)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.




# బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తున్న మంత్రి శ్రీధర్ బాబు

## మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మేరు సంఘం నాయకులు

మంథని ప్రభాతవార్త :

బడుగు బలహీన వర్గాలకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేయూత నందిస్తున్నారని అందులో భాగంగా మేర కులస్తులను గుర్తించి మంథనిలో మేర సంఘ భవనానికి రూ.20 లక్షల ను కేటాయించడం శుభ పరిణామమని మంథని మేరు సంఘం నాయకులు అన్నారు.మంథని పట్టణంలో మేర కుల సంఘ భవనం నిర్మాణానికి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు 20 లక్షల రూపాయలను మంజూరు చేశారు. మంత్రి శ్రీధర్ బాబుకు మేర కులస్తులు కృతజ్ఞతలు తెలుపుతూ శనివారం మంథని పట్టణంలోని బతుకమ్మ చౌక్ వద్ద నుండి అంబేద్కర్ చౌక్ వరకు మహిళలు, పిల్లలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌక్ వద్ద మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి మేర కుల మహిళలు, పురుషులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మేరు సంఘం



నాయకులు మంతెన సాయిచరణ్ (టింకు), మాడిశెట్టి రాజేశ్వర్, మాడిశెట్టి ప్రతాప్, గూడూరి సులోచన లు మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో మేము కుల సంఘ భవనాన్ని నిర్మించుకుంటామని అన్నారు. కుట్టు మిషన్లతో బట్టలు కుట్టుకుని జీవించే మేము గ్లోబలైజేషన్ లో భాగంగా రెడీమేడ్ దుస్తుల వ్యాపారాల వల్ల ఉపాధి కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్నామని, మాకు అత్యాధునిక కుట్టు మిషన్ లను, ప్రభుత్వం నుండి రుణాలను అందించి ఆదుకోవాలని మంత్రి శ్రీధర్ బాబు ద్వారా ప్రభుత్వాన్ని వేడుకుంటున్నామన్నారు ఈ కార్యక్రమంలో మంథని మేర సంఘం నాయకులు పెండ్యాల తిరుమలయ్య, గూడూరి రాజేందర్, రాపర్తి సంతోష్, మాడిశెట్టి రాజేందర్, మంతెన శంకరయ్య, మాడిశెట్టి శ్రీనివాస్, సుదర్శన్, సురేందర్, గూడూరి ధనుంజయ, గట్ల శ్రీకాంత్, మాడిశెట్టి లక్షీ     ్మనారాయణ, రాయి ప్రకాష్, విష్ణువర్ధన్, మంతెన రాజు, సదానందం, పెండ్యాల రామ్ కుమార్, రాయి వేణుగోపాల్, పెండ్యాల శ్రీధర్, చంద్రశేఖర్, మాడిశెట్టి సంతోష్, నాగార్జున, సాయికిరణ్, పెండ్యాల లిఖిత్ లతో పాటు మేరు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# 13న చలో కలెక్టరేట్ విజయవంతం చేయాలి

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంథని చిరంజీవి మాదిగ

కాటారం, అక్టోబర్ 11, ప్రభాతవార్త



సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ పై దాడి చేసిన లాయర్ పై దేశద్రోహం కేసు నమోదు చేయాలని కాటారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ కోరారు. చీఫ్ జస్టిస్ పై దాడి జరగడం దారుణమని దాన్ని ఖండిస్తూ ఈ నెల 13న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద చలో కలెక్టరేట్ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని దళిత సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జస్టిస్ గవాయ్ పై దాడియత్నం కేసు నిందితుడిని కఠినంగా శిక్షి     ంచాలన్నారు.

# బాధితులకు నాయిని శ్రీనివాస్ పరామర్శ

కాటారం, అక్టోబర్ 11, ప్రభాతవార్త



ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న గౌని నితీష్ గౌడ్ ని, అనారోగ్యంతో భాధపడుతున్న జహీర్ సతీమణిని, గాలి బాపును, పున్నం రమేష్ కూతురును కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ నేరుగా ఆసుపత్రికి వెల్లి పరామర్శించి ఓదార్చారు. ఆసుపత్రిలో చికిత్స పొంది త్వరగా కోలుకో వాలని అన్నారు. భాధితులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

# ధన్ ధాన్య కృషి యోజన పథకం వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఏఎంసీ చైర్ పర్సన్

కాటారం, అక్టోబర్ 11, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధన ధాన్య కృషి యోజన పథకం ప్రారంభోత్సవ కార్యక్రమ వీడియో కాన్ఫరెన్స్ లో శనివారం ప్రధాని మోడీ ప్రారంభం చేయగా వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏఎంసీ చైర్పర్సన్ పంతకాని తిరుమలసమ్మయ్య, ఏఎంసీ డైరెక్టర్ పిల్లమారి రమేష్ , కాటారం రైతులు పాల్గొన్నారు.ఈ పథకం కింద అధునాతన పంటలను రైతులు పండించాలని వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్య పంటలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి అధిక లాభాలు పొందగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి కార్యదర్శి ఎండి ల షరీఫ్, రైతులు పాల్గొన్నారు.



# క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే సాధించలేనిది ఏదీ లేదు

## -పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి
## -ట్రినిటీలో డిప్లమా ప్రెషర్స్ డే వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:




క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే సాధించలేదని ఏదీ లేదని ట్రినిటీ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ వ్యవస్థాపకులు, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల అటానమస్ సెమినార్ హాల్‌లో శనివారం జరిగిన ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల డిప్లమా ఫ్రెషర్స్ డే వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రస్తుత తరుణంలో టెక్నాలజీ చాలా అభివృద్ధి చెందిందని, టెక్నాలజీని ఉపయోగించుకుని ఉన్నత విద్యను అభ్యసించి ఉద్యోగాలు పొందే విధంగా ప్రయత్నించాలని, తద్వారా తమ యొక్క తల్లిదండ్రుల కలలను నెరవేర్చిన వారు అవుతారని అని అన్నారు. అనంతరం కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడారు. తదనంతరం డిప్లమాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, క్రీడా పోటీలు నిర్వహించి గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రెషర్స్ డే సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరిం చాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేషన్, రాజిరెడ్డి, సూపర్ వంశీ రాజు, డిప్లమా ఉపాధ్యాయులతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.




# పోరాటం ద్వారా బిసి రిజర్వేషన్లు సాధించుకోవాలి

## - సిపిఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్

వేములవాడ, ప్రభాతవార్త:

పోరాటం ద్వారా బిసి రిజర్వేషన్లు సాధించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్ పిలుపునిచ్చారు. వేములవాడలోని పార్టీ డివిజన్ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ బిసిల పట్ల ప్రేమలేని పార్టీ బిజెపి అని అన్నారు. రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మాణం చేసి పంపిన ఆమోదించని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర గవర్నర్ చేత కూడా ఆమోదం పొందకుండా అడ్డుకున్నద అన్నారు. బిజెపి కేంద్ర మంత్రులు, ఎంపీలు వెంటనే రాజీనామా చేయాలని లేదా కేంద్ర ప్రభుత్వంతో ఒప్పించి 42శాతం రిజర్వేషన్లు ప్రకటింపజేయాలని అన్నారు. బిసి బిడ్డగా చెప్పుకుంటున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ బిసి రిజర్వేషన్ల కోసం మాట్లాడకపోవడం సిగ్గు చేటని, వెంటనే బిసి సమాజానికి ఆయన క్షమాపణలు చెప్పాలన్నారు. తెలంగాణలో బిజెపిని లేకుండా చేస్తే తప్ప



42శాతం రిజర్వేషన్లు బిసిలు సాధించుకునే పరిస్థితి లేదనేది అర్థమవుతుందన్నారు. 42శాతం రిజర్వేషన్లు సాధించుకునే దిశగా బిసిలు రోడ్ల మీదకు వచ్చిన పోరాటం చేయాల్సిన పరిస్థితిని కేంద్ర ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎగమంటి ఎల్లారెడ్డి, జవ్వాజి విమల, జిల్లా కమిటీ సభ్యులు ముక్తి కాంత అశోక్, మల్లారపు ప్రశాంత్, సూరం పద్మ, నాయకులు మాసం సురేష్, సావనపల్లి రాములు, సామల నరసింహ రెడ్డి, శివ తదితరులున్నారు.

# బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

ఖానాపురం, అక్టోబర్ 11, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు రాహుల్ గాంధీని తీసుకొచ్చి కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ ని నిలబెట్టుకోకుండా బీసీలను మోసం చేస్తుందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి ్మ వెంకట నరసయ్య ఏఎంసీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్‌లు అన్నారు. శనివారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ బీసీ సెల్ మండల అధ్యక్షులు కోరే సుధాకర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బీసీల పైన కపట ప్రేమ చూపిస్తూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీవో 9తో నాటకాలు ఆడుతుందని, చెల్లని జీవో ఇచ్చి బీసీ సమాజాన్ని మోసం చేస్తోంది కానీ రానున్న రోజులలో రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. 42 శాతం రిజర్వేషన్ ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహిస్తే బీసీ సమాజం తిరగబడుతుందన్నారు. ఖబర్దార్ 6 గ్యారెంటీలు 420 హామీల వలె బిసి రిజర్వేషన్ చేసి బిసి సమాజాన్ని మోసం చేయాలని చూస్తున్న రేవంత్ రెడ్డి కి రానున్న రోజులలో ప్రజలు తమ ఓటు అనే ఆయుధం ద్వారా ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లో ఉన్నాయని స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే దమ్ము లేక కాంగ్రెస్ పార్టీ తమ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారితో కోర్టులో కేసు వేయించి స్థానిక ఎన్నికలను ఆపాలని చూస్తున్న రేవంత్ రెడ్డి వల్ల గ్రామాలలోని కార్యదర్శులు అప్పుల పాలై ఎవరికి చెప్పుకోవాలో తెలియని దీనా స్థితికి కారకుడైనడు రేవంత్ రెడ్డిరాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీలు రెండు బీసీలను మోసం చేస్తున్నాయన్నారు. బీసీ బిల్లు ఆమోదం కాకుండా కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు వెళ్లాలని చూస్తే బీసీ సమాజం చూస్తూ ఊరుకోదని రానున్న రోజులలో విడుతల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేయాల్సి వస్తుందని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు వల్లపు శ్రీనివాస్, మండల పార్టీ ఉపాధ్యక్షులు సిద్ధి సత్యనారాయణ, మైనార్టీ సెల్ అధ్యక్షులు అజార్, గ్రామ పార్టీ అధ్యక్షులు బంధారపు శ్రీనివాస్ గౌడ్, యాకూబ్ పాషా, యాదగిరి మాజీ సొసైటీ డైరెక్టర్లు మేకల కుమారస్వామి యాదవ్, ఆబోతు అశోక్ యాదవ్, ఉప్పు రాజు, లాదినేని ఎల్లయ్య, నాగుల్, మీరా, కోరే రాము, వడ్డే రాజశేఖర్, ముద్దంగుల రవి, ఊడుగుల రాజు యాదవ్, ముద్దంగుల సంపత్, అంగిరేకుల నాగరాజు యాదవ్, దున్నపోతుల సాయిలు, బీసీ నాయకులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల కోసం మా పోరాటం ఆగదు

**-యూత్ కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ వెంకటపతి**

బయ్యారం, అక్టోబర్11, ప్రభాతవార్త:



బీసీల రిజర్వేషన్లు సాదించే వరకు మా పోరాటం ఆగదని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తమ్మిశెట్టి వెంకటపతి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు కాకపోవడానికి ప్రధాన అడ్డంకి బీజెపి పార్టీ అని ఆరోపించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలుకు రాజ్యాంగ సవరణ అవసరమని బిజెపి అందుకు సహకరించదని రాష్ట్ర గవర్నర్ కూడా ఇప్పటి వరకు ఆమోదించకుండా పెండింగ్‌లో పెట్టారన్నారు. రిజర్వేషన్లపై బీసీలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన 42శాతం రిజర్వేషన్ సాదించి తీరుతామని అన్నారు.

## ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

**-కల్లుగీత కార్మిక సంఘం నూతన మండల కమిటీ ఎన్నిక**

చిన్నగూడూరు, అక్టోబర్11, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా నాయకులు గునిగంటి మోహన్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ గాడిపెల్లి శ్రీనివాస్‌లు అన్నారు. శనివారం మండలకేంద్రంలో గాడిపెల్లి నర్సయ్య అధ్యక్షతన జరిగిన 4వ మహాసభలో వారు పాల్గొని మాట్లాడుతూ గౌడ కులస్తులకు ప్రమాదాలు జరిగితే వారికి చెల్లించాల్సిన ఎక్స్‌గ్రెషియా ప్రమాదాలు నివారించడానికి ప్రభుత్వం ఇస్తున్న కాటమయ్య రక్షణ కవచాలు ఏడాది గడిచినా 20వేలు మించలేదని తక్షణమే గౌడవృత్తి చేస్తున్న వారందరికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం చిన్నగూడూరు మండల కల్లుగీత కార్మిక సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా వేణు, సలహాదారు కొమురెల్లి, గౌరవ ఆహ్వానితులుగా నర్సయ్య, మండల కేజీకేఎస్ అధ్యక్షులుగా బత్తిని రమేష్, ఉపాధ్యక్షులుగా బెల్లంకొండ శ్రీను, ప్రధాన కార్యదర్శిగా గంధసిరి వెంకన్న, సహాయ కార్యదర్శిగా గునిగంటి కృష్ణ, ఆర్గనైజర్‌గా వెంకన్న, కో ఆప్షన్ సభ్యులు వెంకట్‌గౌడ్, సంపత్, సోషల్ మీడియా కన్వీనర్‌గా ముత్యం రంజిత్, కో కన్వీనర్లుగా జీవన్, రవీందర్, మహేష్‌లను ఎన్నుకున్నట్లు తెలిపారు. గౌడ కులస్తులు పాల్గొన్నారు.

## వాగ్ధానాలను నెరవేర్చడంలో పాలకులు విఫలం

దుగ్గొండి, అక్టోబర్ 11, ప్రభాతవార్త



ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చుడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారని నర్సంపేట మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ పొన్నం ముగిళి, మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావులు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం, శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై పాలకులకు చిత్తశుద్ధి లేదన్నారు. బీసీ డిక్లరేషన్ అమలు చేయలేని పాలకులు తక్షణమే రాజీనామా చేయాలన్నారు. బీసీలను మోసం చేస్తున్న రెండు జాతీయ పార్టీలు రాజ్యాంగ బద్ధంగా బీసీలకు 42 శాతం రాజకీయ, విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించాలన్నారు. అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా తీర్మాణం చేసిన బిల్లులు, ఆర్డినెన్స్‌లు గవర్నర్, రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉండగా కాంగ్రెస్ పార్టీ కుట్ర పూర్తింగా జీవో నెంబర్ 9 విడుదల చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కకుండా చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, నర్సంపేట బిఆర్ఎస్ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్, రేవూరి సురేందర్‌రెడ్డి, ఊరటి మైపాల్‌రెడ్డి, యాదగిరి సుధాకర్, తొగరు వెంకటేశ్వర్లు, మేర్గు రాంబాబు, బొమ్మగాని వెంకటేశ్వర్లు, కామిశెట్టి ప్రశాంత్, కూస రమేష్, గుండెకారి రవికుమార్, కక్కెర్ల ప్రమోద్‌కుమార్, అక్బర్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న మద్యం టెండర్ల ధరఖాస్తులు

**-ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ చిరంజీవి**

మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన మద్యం టెండర్ల నోటిఫికేషన్‌లో భాగంగా జిల్లాలో ధరఖాస్తుల పరంపర కొనసాగుతుం దని మహబూబాబాద్ ఎక్సైజ్ సీఐ చిరంజీవి తెలిపపారు. ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ ఎక్సైజ్ పరిధిలో శనివారం 21ధరఖాస్తులు వచ్చాయని మొత్తంగా 34ధరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో మొత్తంగా ఇప్పటి వరకు 57ధరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. సోమవారం నుండి పెద్దమొత్తంలో ధరఖాస్తులు వచ్చే అవకాశం ఉందన్నారు.

## బీసీ రిజర్వేషన్‌ల అమలులో ప్రభుత్వం విఫలం

**-బిఆర్ఎస్ అధ్యక్షుడు బాల్నె**

చెన్నారావుపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త



బీసీ రిజర్వేషన్‌లను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాల్నె వెంకన్న అన్నారు. ఈ మేరకు శనివారం స్థానిక మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేవలం 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం మోసపూరిత మాటలు చెబుతుందన్నారు. ఇది ముమ్మాటికి అమలు కాదన్నారు. అన్ని తెలిసినప్పటికి రాష్ట్ర ముఖ్యమంత్రి స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లు అమలు చేస్తాననడం విడ్డూరంగా ఉందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రభుత్వం 42 శాతంతోనే ఎన్నికలకు వెళ్లాలన్నారు. కేవలం ప్రభుత్వం వ్యతిరేక విధానాన్ని దారిమళ్లించేందుకే రిజర్వేషన్ల డ్రామా ఆడుతున్నారన్నారు. అలాగే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజలకు అండగా నిలువాలన్నారు. ఈ సమావేశంలో మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్, సొసైటి చైర్మన్ మురహరి రవి, మండల నాయకులు తూటి శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు కుండె మల్లయ్య, హంస విజయరామరాజు, ములుక సాంబయ్య, గట్ల రాంబాబు, యూత్ అధ్యక్షుడు మంచోజు మనోజ్‌కుమార్, కార్యదర్శి గుర్రం రవి, కందికొండ విజయ్, మెడబోయిన కుమారస్వామి, నరేందర్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్‌ను కలసిన బిజెపి నేత

భూపాలపల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర హైదరాబాద్ సిటీ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన సజ్జనార్ ను శనివారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్నం యుగదీశ్వర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల బోక అందజేసి అభినందనలు తెలిపారు.




## బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌తోనే స్థానిక ఎన్నికలు జరుపాలి

దుగ్గొండి, అక్టోబర్ 11, ప్రభాతవార్త

బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లతోనే స్థానిక ఎన్నికలు జరుపాలని ఎంసిపిఐయు డివిజన్ కార్యదర్శి మహ్మద్ రాజసాహెబ్ అన్నారు. మండలంలోని గిర్నిబావిలో ఎంసిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారిపై ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చుడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన ఆధారంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లను చట్ట సభల్లో కల్పించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదింప చేసి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ చేర్చి చట్ట బద్ధత కల్పిస్తే నేడు తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం చట్ట సభల్లో అవకాశం దక్కేదన్నారు. ఇందుకు విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరు బీసీలకు రాష్ట్రంలో శాపంగా మారిందన్నారు. నాయకులు సింగతి మల్లికార్జున్, ఎల్లబోయిన రాజు, బుడిమె సురేందర్, కుమారస్వామి, గటికె కోటేశ్వర్, రవికుమార్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి గ్రామానికి ప్రణాళిక ఉంటేనే అభివృద్ధి సాధ్యం

**రానున్న రోజుల్లో మున్సిపాలిటీ ఏర్పాటు. ఏటూరు నాగారం ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం. కోటి రూపాయల నిధులతో నిర్మించనున్న వెజ్ మరియు నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిరాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**



**ములుగు జిల్లా బ్యూరో, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే మాస్టర్ ప్లాన్ తయారు చేసుకోవాలని, మాస్టర్ ప్లాన్ ద్వారానే గ్రామాల అభివృద్ధి సాధ్యమవు తుందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ఏటూరు నాగారం మండల కేంద్రంలో ఒక కోటి రూపాయల నిధుల తో నిర్మించనున్న వెజ్ మరియు నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఏటూరు నాగారం ప్రాంతం గతంలో చిన్న పల్లె టూరిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించిందని ప్రస్తుత కాలంలో రెవెన్యూ డివిజన్ గా, 5 మండలాలకు కేంద్రంగా రెండు రాష్ట్రాలకు సరిహద్దుగా, ప్రధాన కేంద్రంగా నిలిచిందని, దీనిని దృష్టిలో ఉంచుకొని మండల కేంద్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు. ఏటూరు నాగారం కేంద్రంగా ఉండటంతో చుట్టుపక్కల గ్రామాల నుంచి అనేకమంది ప్రజలు తమ రోజువారి అవసరాల కోసం ఈ ప్రాంతానికి వస్తున్నారని ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని కూరగాయల మార్కెట్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. గతంలో ఏటూరు నాగారం ములుగు రెండు ప్రాంతాల మధ్య బస్సు డిపో విషయంలో సమస్య తలెత్తిందని ఈ విషయంపై సంబంధిత అధికారులతో రవాణా శాఖ మంత్రితో చర్చించి ఏటూర్ నాగారం ప్రాంతంలో బస్ డిపో ఏర్పాటు చేస్తున్నామని, ములుగు ప్రాంతంలో బస్ డిపో ఏర్పాటు చేయడం ద్వారా కేవలం బస్సులు ములుగు ప్రాంతానికి వచ్చి హన్మకొండకు తిరుగు ప్రయాణం అవుతాయని, ఏటూరు నాగారం లో బస్ డిపో నిర్మాణం చేయడం ద్వారా ప్రతి బస్సు ఏటూరు నాగారం రావడం ద్వారా చుట్టుపక్కల ఉన్న ఐదు మండలాలకు ఇక్కడి ప్రజలకు ఇతర రాష్ట్రాలకు వెళ్లే ప్రయాణికులకు అనుకూలంగా ఉంటుందని ఏడున్నర కోట్ల రూపాయలతో ఇక్కడ బస్ డిపో ఏర్పాటు కు శంకుస్థాపన చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఏటూరు నాగారం నుంచి గోదావరి నది వరకు రెండున్నర కోట్ల రూపాయలతో సీసీ రోడ్డు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అందరి సహకారంతో ఏటూరు నాగారం ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని, రానున్న రోజులలో మండల కేంద్రాన్ని మున్సి పాలిటీగా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏటూరునాగారంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా వెజ్ మరియు నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని దానికి సంబంధించిన నిర్మాణ పనులకు ఈరోజు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ములుగు, ఏటూర్ నాగారం టౌన్ కేంద్రాలుగా ఉన్నాయని ఈ కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని దానిలో భాగంగానే ఏటూరు నాగారం లో వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం కోసం గత ఎనిమిది నెలల ప్రయత్నాలు చేసి చివరికి వెజ్ నాన్ వెజ్ మార్కెట్కు నేడు శంకుస్థాపన చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. రాబోయే రోజుల్లో పూర్తిస్థాయిలో గ్రౌండ్, స్విమ్మింగ్ పూల్ వంటి అభివృద్ధి పనులను చేపడతామని అన్నారు. స్థానిక మంత్రి ధనసరి అనసూయ సీతక్క చొరవతో సింగరేణి సంస్థ నుంచి ప్రత్యేక నిధులతో ఈ మార్కెట్ నిర్మాణం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈ ఈ అజయ్ కుమార్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం 16మంది తెలంగాణ ఎంపీలు రాజీనామా చెయ్యాలి

**మల్లంపల్లి మండల యూత్ ప్రెసిడెంట్ మొర్రి రాజు యాదవ్**




**ములుగు, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** బీసీల ఆత్మగౌరవంతో చెలగాట మాడుతుంది. కాంగ్రెస్ బిజెపి పార్టీలు ఒకరు రాష్ట్రంలో అధికారంలో ఉంటే ఇంకొకరు కేంద్రంలో అధికారంలో ఉన్నారు. ఈరోజు కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీని అడగాల్సిందిపోయి ప్రతిపక్ష పార్టీగా ఉన్న బిఆర్ఎస్ పార్టీని అనడం చాలా హేయమైన చర్య. ఈరోజు కాంగ్రెస్ పార్టీకి బిజెపి పార్టీలకు బీసీలపైచికిత్స శుద్ధి ఉంటే కేంద్రంపై తెలంగాణ బిజెపి ఎంపీలు ఒత్తిడి తీసుకొచ్చి 9 షెడ్యూల్లో చేర్చి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కలిపించడం కోసం కోసం 16 మంది ఎంపీలు రాజీనామా చేయాలి. కేంద్రంలో 8 కాంగ్రెస్ పార్టీ ఎంపీలు 8 బిజెపి పార్టీ ఎంపీ కేంద్రంపై ఒత్తిడి తీసుకు రావలసింది పోయి ఒకరిని ఒకరు దూషించుకుంటూ బీసీలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. అసంపూర్ణమైన జీవోలు తీసుకువచ్చి బీసీలను అయోమయం చేసే ప్రయత్నం చేస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీగా మా నాయకులు అసెంబ్లీలో బీసీ బిల్లుకు మద్దతు తెలిపిన విషయాన్ని కాంగ్రెస్ పార్టీ ఎట్లా విస్మరించి మా పార్టీ పై ఏలా నిందలు వేస్తుందో చెప్పాలి. అసెంబ్లీ లో బీసీ బిల్లు ప్రవేశపెట్టిన రోజునే మా నాయకులు అసమగ్రంగా జీవోలు తీసుకువచ్చి బీసీలను మోసపూర్చే చర్యలు చేయవద్దని బీసీల రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే 9వ షెడ్యూల్లో చేర్చేలా కృషి చేసి రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఈ అసమగ్రమైన బిల్లు కోర్టుల్లో నిలపడదని మా నాయకులు అసెంబ్లీ సాక్షిగా ఆనాడే చెప్పారని అన్నారు. బీజేపీ పార్టీకి 08 ఎంపీ సీట్లు ఇస్తే ఇవ్వాలా కాంగ్రెస్ పార్టీ నాయకులు బిజెపి నాయకులను అడగాల్సింది పోయి బిఆర్ఎస్ పార్టీని మద్యలోకి లాగి మా పార్టీ వల్లనే రిజర్వేషన్ల బిల్లు ఆగిందని అనడం అంటే ఆడలేక పందిరి కురుస అన్నట్టుగా ఉంటుంది అన్నారు. ఈ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్,బీజేపీ ఎంపీలు బీసీ బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చకపోతే మూకుమ్మడిగా రాజీనామాలకు సిద్ధపడాలి. అప్పుడే వారికి బీసీలకు రిజర్వేషన్ల పట్ల చిత్తశుద్ధి ఉందని తెలంగాణ ప్రజలు నమ్ముతారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర బూచిగా చూపెట్టి ఇతర రాష్ట్రాల్లో పబ్బం గడపడం కోసం బీసీల ఆత్మగౌరవంతో చెలగాటం ఆడుకుంటున్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు సాధించడానికి బిఆర్ఎస్ పార్టీ తరపున సంపూర్ణ మద్దతు ఉంటుంది. బీసీలను మోసం చేయాలని చూస్తేసహించేది లేదు. బీసీ రిజర్వేషన్ల కోసం ఎక్కడిదాకనైనా పోరాడుతామని ఈ సందరంగా మొర్రి రాజు యాదవ్ అన్నారు.

# బిసిలకు రిజర్వేషన్లు కల్పించిన తరువాతే ఎన్నికలు నిర్వహించాలి

**నల్గొండ టౌన్ అక్టోబర్ 11, ప్రభాతవార్త:** ఈ నెల 14న జరిగే ఖిరాష్ట్ర వ్యాప్త బంద్ఖి ను విజయవంతం చేయాలని నల్లగొండ జిల్లా కేంద్రంలో ఉన్న అమరవీరుల స్థూపం వద్ద పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్ధన్ గౌడ్ మాట్లాడుతూ..బిసిల 42 శాతం రిజర్వేషన్లపై జరిగిన అన్యాయానికి వ్యతిరేకంగా ఈనెల 14న జరిగే రాష్ట్ర వ్యాప్త బంద్ చరిత్రలో ఎన్నడు జరగని విధంగా బిసి లోకం చేపట్టాలని గ్రామాల్లో సైతం ఈ బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు చట్ట సభలలో రిజర్వేషన్లు సాధించేంతవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ ఉద్యమం ప్రజాస్వామ్య బద్ధంగా బిసిల ఆత్మగౌరవం కోసం, అవమానాలకు వ్యతి రేకంగా కొనసాగుతుంది అన్నారు. హైకోర్టు ఎన్నికల ప్రక్రియను ఆపడం దురదృష్టకరమని, ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయ్యాక ఎన్ని కలను అపరాదని, గతంలో సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నాయని, ఆ ఆదేశాలకు విరుద్ధంగా వాయిదా వేయడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని అన్నారు. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని 56 శాతం బిసి ప్రజల హక్కులకు విఘాతం కలిగి స్తుందని, బీసీల ఆత్మగౌరవం దెబ్బతినడమేనని ఆవేదన వ్యక్తం చేశారు.



# ములుగు వార్త

## 14న రాష్ట్ర బంద్ ను విజయవంతం చేయాలి

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తోటకూరి శ్రీకాంత్ గౌడ్**



**ములుగు, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** బీసీ రిజర్వేషన్ అంశంలో హైకోర్టు స్టే ఇవ్వడంపై 14న రాష్ట్ర బంద్ కు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ ఆర్ కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు ములుగు జిల్లాలో సంపూర్ణ మద్దతు తెలుపాలని ములుగు జిల్లా కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం మల్లంపల్లి మండల అధ్యక్షుడు జింక వేణు అధ్యక్ష తన ఏర్పాటు చేసిన సమావేశంలో ములుగు జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అంశంపై హైకోర్టు స్టే ఇవ్వడానికి యావత్ బీసీ సమా జం పూర్తిగా ఖండిస్తుందన్నారు. రిజర్వేషన్ల అంశంలో స్టే ఇవ్వడంపై నిరసనకు దిగాలని పిలుపునిచ్చారు. 14వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా బంద్ పాటించా లన్నారు. కోర్టులు వ్యవస్థలు మిగతా వారంతా బీసీలకు వ్యతిరేకంగా ఉన్నారని రాజకీయ పార్టీలు , కుల సంఘాలు, ప్రజా సంఘాల మద్దతు తీసుకొని బందును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. దేశ చరిత్రలోనే నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత స్టే ఇవ్వడం మొదటిసారి రిజర్వేషన్ల చరిత్రలో ఇది మరువలేనిది అన్నారు. బీసీల నోటికాడి ముద్దను లాక్కున్నారు. కొట్లాడి సాధించుకున్న రిజర్వేషన్లను కాల రాశారు. ఇక ఉపేక్షించేది లేదు. పోరాటానికి సిద్ధం కావాలని రిజర్వేషన్లు సాధించుకునేంతవరకు వెనకడుగు వేసేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం , పల్లెబోయిన సంతోష్, మురారి విజయ్, గంధం కార్తీక్, నాగరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామప్పను సందర్శించిన మాజీ డిజిపి

**శాలువాతో సన్మానించిన ఎస్సై చల్ల రాజు**



**ములుగు, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** ప్రపంచ ప్రఖ్యాతి చెంది యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం ను ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ జె. వి. రాములు శనివారం సందర్శించారు. ఆలయ పూజారులు సిబ్బంది ఆయనను సాధ్నారగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ డిజిపిని వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు శాలువాతో సత్కరించారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్..

**మేడిపల్లి/భీమారం, ప్రభాతవార్త :**

మేడిపల్లి మండలం కేంద్రంలోని పిఎన్ఆర్ గార్డెన్ లో బద్దం రాఘవ రెడ్డి కుమార్తె వివాహ శుభాకార్యంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. మండలంలోని కాచారం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొనగా, తమ సొంత ఇంటి కల నెరవేర్చి నందుకు సాయమ్మ కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్, బీమారం మండల అధ్యక్షులు సింగిరెడ్డి,నరేషరెడ్డి ప్రధానకార్యదర్శి చేపూరి నాగరాజు, మేడిపల్లి మాజీ సర్పంచ్ బొంగోని రాజగౌడ్, నాయకులు శ్రీపతి దామోదర్ సల్మాన్, లాజర్, రాజన్న పాల్గొన్నారు.

# సర్కార్ బడిని కాపాడుకోవడం అందరి బాధ్యత

**గ్రామ అభివృద్ధిలో విద్యాభివృద్ధి ప్రధానమైనది**
**ఈ ఎన్నికల్లో సర్కారు బడికి మద్దతు గా నిలిచిన వారికే**
**మా మద్దతుయువశక్తి యూత్**



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం అక్టోబర్ 11:** మండలంలోని చినబోయినపల్లి గ్రామంలోని యువశక్తి యూత్ కార్యవర్గ సమావేశం శనివారం యూత్ కమిటీ అధ్యక్షుడు గౌతం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో పలువురు మాట్లాడుతూ సర్కారు బడి ని కాపాడుకోవడం అందరి బాధ్యత అని ,గ్రామ అభివృద్ధిలో విద్యా ప్రధానమైనదని ,"సమాజ సమానత్వం విద్య ద్వారానే సాధ్యం" అనే ఆలోచనతో ఈసారి స్థానిక సంస్థల ఎన్నికలలో డిఎన్టి యుపిఎస్ ప్రాథమిక పాఠశాలను ఒక సంవత్సర కాలంలో అభివృద్ధి చేస్తామని అంకితభావంతో ముందుకు వచ్చి హామీ ఇచ్చే అభ్యర్థులకే మా యువశక్తి యూత్ మద్దతు ఉంటుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు . గతంలో ఈ పాఠశాల సుమారు 120 మంది విద్యార్థులతో కళకళలాడుతూ నిరుపేద తల్లిదండ్రుల పిల్లలను అక్కున చేర్చుకున్న ఈ బడి ప్రస్తుతం వసతుల లేమి వలన, తల్లిదండ్రులు వారి పిల్లలను ఇక్కడి పాఠశాలకు పంపక నిర్లక్ష్యానికి గురైతుందనీ అన్నారుఅధిక భారం మరియు ఖర్చు అని తెలిసినా ప్రతిరోజు వారి పిల్లలను సుదూర ప్రాంతాలకు ఆటోలలో మరియు బస్సులలో ప్రమాదమని తెలిసి మరి పంపుతున్నారు. పూర్వ ప్రాథమిక విద్య ఆర్ టి ఈ 2009 ప్రకారం ఒక కిలోమీటర్ పరిధిలో చదువు కోవలసిన పసిపిల్లలు చదువు పేరుతో బాల్యంలోనే వాళ్ళ తల్లిదండ్రులకు దూరమవుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ పాఠశాల అభివృద్ధి వలన చుట్టుపక్కల గ్రామాల పిల్లలకు మంచి భవిష్యత్తు అందించిన వారము అవుతామనీ ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు"ప్రభుత్వ పాఠశాలలు వాటంతట అవే సహజ మరణానికి గురవుతాయి" దీనికి మనం కారణం కాకూడదు అంటే మన అస్తిత్వాన్ని కాపాడే సర్కార్ బడి ని కాపాడు కోవడం మన అందరి బాధ్యత ఉద్ఘటించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ వ్యవస్థాపక అధ్యక్షులు దూపటి సతీష్, యూత్ కమిటీఉపాధ్యక్షులు సైదుల సతీష్ జనరల్ సెక్రెటరీ బి మల్లారెడ్డి ప్రచార కార్యదర్శి ఎస్.కె సలీం కోఆర్డినేటర్స్ లయీమ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు

# అడవి బిడ్డలకు అక్షరజ్ఞానమె జీవితాల్లో వెలుగులు

**నాణ్యమైన విద్యను అందించ డమే ప్రభుత్వ ధ్యేయం,,**
**గుత్తి కోయ గూడ ల్లో ప్రాథమిక పాఠశాల భవనాల నిర్మాణం,,**
**చదువెఅన్నిసమస్యలకుపరిస్కారం,,**
**కొండపర్తి,జలగలంచగూడెంలో పాఠశాలలు**
**ప్రారంభోత్స వం,,మహిళా,శిశుసంక్షేమం,పంచా యతీరాజ్**
**శాఖమంత్రి సీతక్క**



**మేడారం ప్రభాతవార్త ॥** అడవిబిడ్డకు అక్షరజ్ఞానమె వారిజీవితాల్లో వెలుగులని మంత్రిసీతక్క అన్నారు. అంతెకాకుండా గొత్తెకోయగూడెంలో పిల్లలు చదువుకునే అక్షరజ్ఞానం వచ్చివిజ్ఞాన వంతులైతె సమస్యలకు పరిస్కరించు కుంటారన్నారు. నాణ్యమైన విద్యను అందించడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం అని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం తాడ్వాయి మండలం లోని కొండపర్తి క్రాస్ వద్దగచేన్నాపురం తోగులొ ఉన్నటువంటిగూడెంలొ 3 లక్షల నిధులతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనంను, లవ్వల స్టేజి వద్దగల జలగలంచలొ 3 లక్షల నిధులతో నిర్మించిన ప్రాథమిక పాఠశాల భవనంను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పి.ఓ. చిత్ర మిశ్రా, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి ప్రారంభోత్స వం చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జలగలంచ, చేన్నాపురం తోగు గుత్తి కోయ గూడెం రిజర్వ్ ఫారెస్ట్ లో ఉండటం ద్వారా కొన్ని సమస్యలు ఉత్పన్నమవు తున్నాయని అయినప్పటికీ గుత్తి కోయ పిల్లలకు చదువు అందించాలనే ముఖ్య ఉద్దేశంతో ప్రాథమిక పాఠశాలలను నిర్మించి ప్రారంభించడం జరిగిందని తెలిపారు. త్వరలోనే అందరికీ సోలార్ లైట్స్ ఏర్పరచడం జరుగుతుందని దాదాపు ఈ 53 గుత్తి కోయ హాబిటేషన్లో సర్వే నిర్వహించి సోలార్ విద్యుత్ ఏర్పాటు చేయడం జరుగు తుందని అన్నారు. జలగలంచ ప్రాంతం రహదారికి పక్కనే ఉన్నందున పిల్లల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని పిల్లలను ఎట్టి పరిస్థితుల్లో రోడ్డు వైపు వెళ్ళనివ్వకుండా చూడాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ పాఠశాలల ఏర్పాటులో సహకరించిన జిల్లా అధికారులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. అనంతరం గుత్తి కోయ చిన్నారులతో మంత్రి ముచ్చటించడంతో చిన్నారుల్లో ఉత్సాహం ఉప్పొంగింది. అధికారులు కూడ అప్పుడప్పుడు గొత్తెకోయ గిరిజనుల అభీవద్ధిపై దృష్టిపెట్టాలన్నారు. సమాన్యప్రజల సమస్యల వలెనె అడవుల్లొ ఉంటున్న జిరిజనుల సమస్యలను పరిస్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డి పి ఓ దేవ్ రాజ్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టాల్లో ఉన్నపేదలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం

**బీరెల్లికి చెందిన మంకిడి పవన్ చెరువులో పడిమృతి చెందె,,**
**కామారానికి చెందిన అంగన్ వాడి ఆయదినకర్మ, ఈ**
**రెండుకుటుంబాలను సందర్సించి పరమార్సించె,,ఆదుకుంటామని**
**మంత్రిసీతక్క వెల్లడి,,**

**మేడారం ప్రభాతవార్త ॥** పేదలను ఆదుకోవడమె ప్రభుత్వలక్ష్మమని సీతక్క అన్నారు, కష్టాలలో ఉన్నపేదల సాయంచేయడం కాంగ్రేసు లక్ష్యమని తెలిపారు ఈక్రమంలొ బీరెల్లి,,,తాడ్వాయి కామారంలొ పర్యటించారు, మండలంలొ మంత్రిసీతక్క సుడిగాలి పర్యటన చేశారు. మండలొని బీరెల్లి ఎస్టీకాలనికీ చెందిన మంకిడి పవన్ చెరువులొ స్నానానికి దిగిమునిగి మృతిచెందిన విషయం తెల్సిందే, తల్లిదండ్రులు లక్ష్మయ్య, లక్ష్మిలు రోదించసాగారు మృతుడికుటుంబాన్ని సందర్సించి కుటుంబాన్ని పరమార్సించారు. మృతుడితల్లదండ్రిని ఓదార్చి తనప్రగాడ సానుబూతిని తెలిపారు చేతికందిన కుమారుడు మృతిచెందడం దురదృష్టకరమన్నారు రోదిస్తున్న తల్లిదండ్రులను ఓదార్చి ఆదుకుంటామని సూచించారు ఆర్థికసాయం చేసి అండగా ఉంటామని అధైర్యపడొద్దని సూచించారు, ..కామారం అంగన్ వాడికుటుంబాన్ని పరమార్సించె,,,!!!!!!!!!!మండలంలొని తాడ్వాయి కామారానికి చెందిన అంగన్ వాడి టీచర్ అనారోగ్యంతొ మృతిచెందింది ఆమె దశదినకర్మకు సీతక్క హజరైనారు. ఆర్థికసాయం చేశారు అండగా ఉంటామని తెలిపారు, కుటుంబాన్ని పోషించె పెద్దగుండెనొప్పితొ అకస్మాత్తుగా మృతి చెందడం బాధాకర మన్నారు ఈకార్యక్రమంలొ ములుగుమార్కెట్ చైర్ పర్సన్ రేగకళ్యణి, గ్రంథాలయ చైర్మెన్ రవిందర్ నాయక్ ,తాడ్వాయి మండల అద్యక్షుడు బొల్లుదేవెందర్ ,మేడారం ట్రస్టుచైర్మెన్ అరెంలచ్చుపటేల్, సాకార సంఘం చైర్మెన్ పులిసంపత్ ,మాజిచైర్మెన్ పాకసాంబయ్య, తాడ్వాయి మాజి సంర్పంచు ఇర్పసునీల్ దొర, బీరెల్లి మాజి సర్పంచు బెజ్జూరిశ్రీనివాస్, యానాలసిద్ది రెడ్డి, రంగనబోయిన జగదీష్,,పాకరాజేందర్, బండారి చంద్రయ్య, కోళ్లవెంకన్న, అలెంసాంబశివరావు, తుమ్మలమల్లేష్,పాల్గొన్నారు.



# ఏటూర్‌నాగారం వార్త

## కూరగాయల మార్కెట్‌కు శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం అక్టోబర్ 11:**



ఏటూరు నాగారం మండల కేంద్రంలోనీ పాత బస్టాండ్ సమీపంలోని పూర్వపుఅటవీశాఖ కార్యాలయ సమీపంలోని ఒక ఎకరం 10 గుంటల స్థలంలోఒక కోటి రూపాయల నిధుల తో నిర్మించనున్న వెజ్ మరియు నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణ పనులను రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క శనివారం, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈ ఈ అజయ్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈర్స వడ్ల వెంకన్న, చిటమట రఘు, ఖలీల్ ఖాన్, నామ కరణ్ చంద్ గాంధీ, వలియా బి సలీం , వా విలాల చిన్న ఎల్లయ్య, మడుగురి ప్రసాద్, ముక్కెర లాలయ్య , గౌస్, సులేమాన్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గొర్రె వార్నిట్లో పెళ్లి సందడి

**హాజరై ఆశీర్వదించిన రాజకీయ ప్రముఖులు**



**ములుగు, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో మాజీ ఎంపీటీసీ గొర్రె లక్ష్మి శ్రీ ఓదెలు దంపతుల రెండవ కుమారుడి వివాహము శనివారం కన్నుల పండుగగా జరిగింది. గొర్రె నరేష్ యాదవ్ వివాహము నల్గొండ జిల్లాకు చెందిన గంట అనూష లతో ములుగు మండలం ఇంచర్ల గ్రామంలోని ఎమ్మార్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. వివాహ వేడుకలకు బంధుమిత్రులు, రాజకీయ ప్రము ఖులు అధిక సంఖ్యలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వ దించారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ మాజీ డైరెక్టర్ ఎర్రబెల్లి గోపాలరావు, కాంగ్రెస్ పార్టీ వెంకటాపూర్ మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బండ్ల రాజయ్య, అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు కొత్తపల్లి ఆనందం, తెలంగాణ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎండి సర్వర్ అహ్మద్, పి ఆర్ టి యు రాష్ట్ర నాయకులు పెండ్యాల సలేంద్రం, సీనియర్ జర్నలిస్టు కేతిరి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి సీతక్క

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం అక్టోబర్ 11:** ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గుడ్ల దేవేందర్ కుమార్తె మణి చందన బిక్షపతి ల వివాహ మహోత్స వ వేడుకలు శనివారం స్థానిక శ్రీ శ్రీనివాస కళ్యాణ మండపంలో జరగగా ఇట్టి వివాహ వేడుకలకు రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క హాజరై నూతన వధూవరులను ఆశీర్వ దించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కుంజా సూర్య, ములుగు గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్,మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కళ్యాణి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్స వడ్ల వెంకన్న, మండల అధ్యక్షుడు చిటమట రఘు, జిల్లా, మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




## రక్తదాన శిబిరం

**అక్టోబర్ 11 కాజీపేట్ మండల్(ప్రభాతవార్త)**

హన్మకొండ,ఎం.జీ.ఎం వరంగల్ గారి కోరిక మేరకు క్రెడాయ్ వరంగల్ నేతృత్వం లో జిల్లాలో ముఖ్యంగా తలసీమియా వ్యాధి తో బాధపడుచున్న చిన్న పిల్లలకి సహాయకారిగా ఉండుటకు తేది 12.10.2025 రోజున ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు వేణుమాధవ్ ప్రాంగణం పబ్లిక్ గార్డెన్స్ హన్మకొండ లో ఏర్పాటు చేయుజరుగుతుంది.వరంగల్ జిల్లా క్రెడాయ్ ఆధ్వర్యంలో గతంలో 4 సార్లు కార్పొరేట్ సామాజిక బాధ్యత తలసేమియా,వ్యాధిగ్రస్థులకు,అత్యవసర వ్యాధిగ్రస్థులకు తక్షణ సహకారంగా ఉపయోగార్థం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయబడినది.క్రెడాయ్ వరంగల్ రక్తదాన శిబిరం లో ఆసక్తి కల,యువకులు,సామాజిక బాధ్యతగల వ్యక్తులు ,బిల్డర్స్, ప్రజలు అధిక సంఖ్య లో రక్తదాన శిబిరం లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం లో ముఖ్యంగా తలసేమియా వ్యాధిగ్రస్థులకు మరియు సగటు మనిషికి సహకారంగా ఉండి తన సామజిక బాధ్యతనునెరవేర్చగలరని కోరుచున్నాను

## కాజీపేటలో ఓటు చోరీ పై సంతకాల సేకరణ కార్యక్రమం

**అక్టోబర్ 11 కాజీపేట్ మండల్(ప్రభాతవార్త)**



ఓటు చోరీకి పాల్పడిన బీజేపీ ప్రభుత్వం,బీజేపీ కనుసన్నల్లో నడుస్తున్న ఈసీ తీరుపై రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో ఈ రోజు ఓటు చోరీ పై సంతకాల సేకరణ కార్యక్రమం కాజీపేట చౌరస్తాలో ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే,నాయిని.రాజేందర్ రెడ్డి,పార్లమెంట్ సభ్యురాలు,కడియం.కావ్య పాల్గొన్నారు.ఓటు చోరీ ఆపాలని కేంద్రానికి సంతకం చేసి తమ అభిప్రాయాన్ని తెలియజేశారు.ఓటు చోరీ పై బూత్ స్థాయి డివిజన్ స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు,ప్రజా ప్రతినిధులు ఇంటింటికీ తిరిగి సంతకాలని సేకరించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటు హక్కు కోల్పోవడం అంటే సర్వం కోల్పోవడం అని అన్నారు.బీజేపీ,బి ఆర్ ఎస్ పార్టీలు గతంలో ఓట్లను,అపహరించాయని,శాసన సఎన్నికల్లో,పార్లమెంట్ ఎన్నికల్లో వ్యత్యాసం ఉందని చెప్పారు.ప్రజలందరు మాకెందుకు అనుకుంటే బిజెపి ప్రభుత్వం ఈసీ తో కలిసి మన ఓట్లను చోరీ చేస్తున్నదని గుర్తు చేశారు.గడిచిన చాలా కాలంగా రాహుల్ గాంధీ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పాల్పడిన ఓట్ల చోరీపై అలుపెరుగని పోరాటం చేస్తున్నారని అన్నారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం లక్షల కోట్ల అప్పులు చేస్తూ,మతపరమైన రాజకీయాలకు పాల్పడుతు,ఆర్థిక సంక్షోభంలో దేశం ఉన్నప్పటికీ వారికి అధికార బదలాయింపు ఉంటుందని మండిపడ్డారు.రాహుల్ గాంధీ చేస్తున్న ఓటు చోరీ పోరాటంలో కేంద్ర ప్రభుత్వం,ఈసీ సరైన సమాధానం చెప్పలేదు మండిపడ్డారు. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను మోసం చేస్తున్న బీజేపీ తీరును ప్రజలు ఖండిస్తున్నారు. ఓటు చోరీలు, ఈసీ పాక్షి క వైఖరికి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ స్వరం కలిపి పోరాటం చేయాలి. ఎన్నికలు స్వేచ్ఛగా, న్యాయంగా జరగాలి. కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో కేంద్రంలో బీజేపీ తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థను అణిచివేయాలని చూస్తోందనీ తెలిపారు

## జి ఎన్ ఎస్ స్టేడియంలో సౌత్ జోన్ ఖోఖో జట్ల ఎంపిక

### ముఖ్యఅతిథిగా విచ్చేసిన జంగా రాఘవరెడ్డి

**అక్టోబర్ 11, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**



ఉమ్మడి వరంగల్ జిల్లా ఖోఖో సంఘము ఆధ్వర్యంలో సౌత్ జోన్ ఖోఖో నేషనల్ లో పాల్గొనే తెలంగాణ మహిళా మరియు పురుషుల జట్ల ఎంపిక స్థానిక జవహర్లాల్ నెహ్రూ స్టేడియం హనుమకొండ నందు శనివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్, ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎథిక్స్ కమిషన్ కన్వీనర్, కే కే యఫ్ ఐ సౌత్ జోన్ కమిటీ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర మరియు వరంగల్ జిల్లా ఖోఖో సంఘాల అధ్యక్షులు శ్రీ జంగా రాఘవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఖోఖో క్రీడాకారులకు అదేవిధంగా ఖోఖో అభివృద్ధికై గత 15 సంవత్సరాలనుండి మేము ఎంతో కృషి చేస్తున్నామని మీకు తగిన సౌకర్యాలు అత్యున్నత స్థాయిలో కల్పిస్తున్నామని దానికి అనుగుణంగానే దేశంలో తెలంగాణను ప్రథమ స్థానంలో నిలపాలని మీరు కూడా వ్యక్తిగతంగా ఉన్నత స్థానాలలో స్థిరపడాలని కోరారు. అదేవిధంగా రాబోయే సంవత్సరం అనగా జనవరిలో 2026 లో భారీ ఎత్తున కనివిని ఎరుగని రీతిలో కాజీపేటలో జాతీయస్థాయి సీనియర్ ఖోఖో పోటీలు నిర్వహిస్తున్నాము, దానిలో కూడా తెలంగాణను ప్రథమ స్థానంలో నిలపాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు తెలంగాణ ఖో ఖో సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీనాతి కృష్ణమూర్తి , హ్యాండ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్, హనుమకొండ జిల్లా లయన్స్ క్లబ్ మరియు అధ్యక్షులు పి సురేష్ బాబు, పెటా టీ యస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి ,ఉమ్మడి వరంగల్ జిల్లా మరియు కరీంనగర్ హైదరాబాద్ నిజామాబాద్ పెద్దపల్లి జిల్లాల కార్యదర్శులు తెలంగాణ ఖో ఖో సంఘ బాధ్యులు ఉమ్మడి వరంగల్ జిల్లా ఖో ఖో సంఘం బాధ్యులు తెలంగాణ ఉమ్మడి పది జిల్లాల నుండి దాదాపుగా 120 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులోఎంపికైన క్రీడాకారులు తెలంగాణ రాష్ట్రం పక్షాన కర్ణాటక రాష్ట్రంలో జరిగే దక్షి ణ భారత జాతీయ స్థాయి ఖో క్రీడలలో పాల్గొంటారు.

## బానిసత్వం వదిలేద్దాం రాజకీయ అధికారం చేపడదాంబహుజనులే

**అక్టోబర్ 11, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:ఆధిపత్య కులాల రాజకీయ పార్టీలు బి.సి లకు ఇచ్చే రిజర్వేషన్లు అవసరం లేదని బహుజనుల ఓట్లు బహుజనులకు వేసుకుంటే జనరల్ సీట్లన్నిటిలో బి.సి లు పోటీ చేసి గెలువచ్చని బి.సి నాయకులు ఉద్ఘాటించారు. స్థానిక సంస్థల్లో బి.సి లకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లుపై ఇటీవల తెలంగాణ హై కోర్టు స్టే ఇచ్చిన నేపథ్యంలో బి.సి చైతన్య వేదిక, ఆల్ ఇండియా ఒబిసి జాక్ ఆధ్వర్యంలో బి.సి రిజర్వేషన్లు ఉద్యమ కార్యాచరణ అనే అంశంపై హనుమకొండ జిల్లా కేంద్రం ప్రెస్ క్లబ్ లో శనివారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు, విద్యార్థులు, న్యాయవాదులు మాట్లాడారు. బి.సి చైతన్య వేదిక చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్, వి.సి.కె పార్టీ డాక్టర్ జిలకర శ్రీనివాస్, వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలస సుధీర్, బి.సి ఇంటలెక్టువల్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కూరపాటి వెంకటనారాయణ, తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ సోమ రామమూర్తి తదితరులు మాట్లాడారు. బి.సి రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమం లాగా విద్యార్థులు, ఉద్యోగస్తులు, న్యాయవాదులు, సబ్బండ వర్గాలవారు ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఓట్లు వేసి అధికారం ఆధిపత్య కులాల వారికి ఇవ్వడమేంటి, హక్కులు, అధికారం కోసం వారిని అడుక్కోవడమేంటని, బహుజనుల ఓట్లు బహుజనులు వేసుకుంటే జనరల్ సీట్లలో సైతం బి.సి లే గెలవవచ్చని ఆ దిశగా బి.సి ఉద్యమ నాయకత్వం సిద్ధం కావాలని అన్నారు. బి.సి రిజర్వేషన్లకు ఎస్సీ, ఎస్టీ ల మద్దతు ఉంటుందని, రిజర్వేషన్లు సాధించే వరకు వారు వెన్నంటి ఉంటామని హామీ ఇచ్చారు. బి.సి కుల జనగణన జరిపి బి.సి లకు విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో రిజర్వేషన్ల కల్పన విషయంలో అన్ని పార్టీలు బి.సి లను మోసం చేస్తున్నారని, రాజకీయ పార్టీల మోసాలను గ్రామ గ్రామాన తిరిగి ప్రజలను చైతన్యం చేయాలని, రిజర్వేషన్ల సాధన కోసం పార్టీలకు అతీతంగా అన్ని సంఘాలతో కలిపి ఒక ఫ్రంట్ గా ఏర్పడి ఉద్యమాన్ని ఉదృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు తాడిశెట్టి క్రాంతికుమార్, చాపర్తి కుమార్ గాద్గే, గొల్లపల్లి వీరస్వామి, బక్కి యాదగిరి, సోమిడి అంజన్ రావు, వేణుమాధవ్, ధర్మపురి రామారావు, తిరుపతి, నూర సంపత్ పటేల్, జంగిలి శ్రీనివాస్, పెండెల సంపత్ పటేల్, శ్రీధర్ రాజు, నలిగింటి చంద్రమోళి, సాయిబాబ, కేడల ప్రసాద్, మధుపాక ఎల్లన్న, సూత్రపు అనిల్, రావులకారు వెంకటేష్, ఐతం నగేష్, పెరమాండ్ల వెంకటేశ్వర్లు, న్యాయవాదులు చిల్ల రాజేంద్రప్రసాద్, రాచకొండ ప్రవీణ్ కుమార్, కందగట్ల సుధాకర్, అల్లం నాగరాజు, ఎగ్గడి సుందర్ రామ్ తదితరులు పాల్గొన్నారు.

## బీ.ఆర్.ఎస్ నేతల మాటలు తీరు గురువింద గింజ లాగా ఉంది

**రాయపర్తి ప్రభాతవార్త**



అక్టోబర్ 11 కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఫైర్బీసీలపై ప్రేమ ఉంటే కేసు విచారణలో ఉండగా బీజేపీ బి ఆర్ ఎస్ లు ఎందుకు స్పందించ లేదు..బీసీల హక్కులపై బీ.ఆర్.ఎస్ నోరు విప్పడం హాస్యాస్పదం..!బురద రాజకీయాలు మానకుంటే...తగిన గుణపాఠం తప్పదుబీసీల హక్కుల కోసం కట్టుబడి ఉన్న సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపై బీ.ఆర్.ఎస్ నేతలు విమర్శలు చేయడం సిగ్గుచేటు అని కాంగ్రెస్ పార్టీ రాయపర్తి మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ...దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ అగ్రనేత, పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత రాహూల్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా, సమాజంలో వెనుకబడిన వర్గాలకు తగిన న్యాయం చేసే దిశగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కామారెడ్డి డిక్లరేషన్లో ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం చట్టపరమైన అన్ని ప్రక్రియలు పూర్తి చేసిందని చెప్పారు. అయినా కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీ.ఆర్.ఎస్లు కలసి కుట్రలు పన్ని అడ్డంకులు సృష్టిస్తున్నాయని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్ల అమలులో భాగంగా ప్రభుత్వం కుల గణన చేపట్టడమే కాకుండా, ఏక సభ్య కమిషన్ను కూడా నియమించిన విషయాన్ని గుర్తుచేశారు. ఆర్డినెన్స్ను గవర్నర్ వద్దకు పంపితే... దాన్ని రాష్ట్రపతి వద్దకు పంపి నెలలు గడిచిపోయినా నేటివరకు తేల్చకుండా నాన్చుతున్నారు. ఈ వ్యవహారంలో బీ.ఆర్.ఎస్ ఒక్కసారైనా నిరసన తెలిపిందా..? అని రవీందర్ రెడ్డి ప్రశ్నించారు..... బీసీల పట్ల మీ చిత్తశుద్ధి ఇంతేనా..? అని ఆయన నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు న్యాయం చేస్తుంటే, బీ.ఆర్.ఎస్, బీజేపీలు తట్టుకోలేక రాక్షసానందం పొందుతున్నాయి. తాత్కాలికంగా కోర్టు ఇచ్చిన బ్రేక్ను చూసి సంతోషపడుతున్నారు. కానీ బీసీలకు నిజమైన న్యాయం చేసే పార్టీ కాంగ్రెస్ మాత్రమే అని రవీందర్ రెడ్డి స్పష్టం చేశారు. బురద రాజకీయాలు మానకుంటే ప్రజలే గత అసెంబ్లీ , పార్లమెంటు ఎన్నికలలో తీర్పునే పునరావృతం చేస్తారని బీ.ఆర్.ఎస్, బీజేపీలకు తగిన గుణపాఠం చెబుతారూ .. అని రాబోయే రోజుల్లో ఈ రెండు పార్టీలు తెలంగాణ రాజకీయాల్లో కనుమరుగవడం ఖాయం అని ఆయన హెచ్చరించారు.

## రాశి సిడ్స్ ఆధ్వర్యంలో పత్తి పంటపై క్షేత్ర ప్రదర్శన

**పరకాల, అక్టోబర్ 11ప్రభాతవార్త**



:పరకాల మండలం నాగారం గ్రామంలో గౌరు రమణారెడ్డి పత్తి చేనులో రాశి సీడ్స్ ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ క్షేత్ర ప్రదర్శనలో నాగారం, మల్లక్క పేట, లక్ష్మీ మ్రపురం గ్రామ రైతులు దాదాపు 150 మంది పాల్గొని సందర్శించారు.ఈ సందర్భంగా రాశి సీడ్స్ టేరిటరీ సేల్స్ మేనేజర్ పవన్ రెడ్డి మాట్లాడుతూ రాశి సిడ్స్ హైబ్రిడ్ పత్తి తొందరగా పంట కాపు వచ్చే రకం అని,రెండో పంట వేసుకొనే రైతులకు అనుకూలం అని,ప్రతికూల పరిస్థితులను తట్టుకొని ఎక్కువ కాయలను నిలుపుకొని రైతులకు అత్యధిక దిగుబడిని ఇచ్చే రకమని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైతులతో పాటు డీలర్లు రాశి కంపనీ పి ఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# వ్యాక్సినేషన్ ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

## అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల బిడ్డ వరకు

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు



**వరంగల్ సిటీ అక్టోబర్ 11 ప్రభాతవార్త**

అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల బిడ్డ వరకు ప్రభుత్వం అందిస్తున్న వ్యాక్సినేషన్ ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు అన్నారు. ఆదివారం 12 అక్టోబర్ 2025 నుండి ప్రారంభం అయ్యే వ్యాక్సినేషన్ నిర్వహణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వ్యాక్సినేషన్ అన్ని సెంటర్లలో అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. ప్రజలంతా స్వచ్ఛందంగా తమ పిల్లలను వ్యాక్సినేషన్ సెంటర్కు తీసుకువచ్చి వ్యాక్సినేషన్ ఇప్పించాలని కోరారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ జిల్లాలో సి కె ఎం, ఎంజీఎం ,చింతల్, దేశాయిపేట, పోర్ట్ వరంగల్, కీర్తి నగర్, రంగషాయిపేట, ఎస్ ఆర్ ఆర్ తోట, కాశిబుగ్గ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఉన్న ఐదు సంవత్సరాల లోపు పిల్లలు 20121 మందికి 101 వ్యాక్సినేషన్ సెంటర్ల ద్వారా ఏడు బస్టాండ్ రైల్వే స్టేషన్ ట్రాన్సిస్ట్ పాయింట్ల ద్వారా 7 మొబైల్ టీం ల ద్వారా వ్యాక్సిన్ ఇవ్వబడుతుందని తెలిపారు దీనికి సంబంధించిన వ్యాక్సినేషన్ కి సంబంధించిన బూతులలో సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని సూచించినారు. ప్రతి వ్యాక్సినేషన్ సెంటర్లో ఉదయం 6 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహిస్తామని ట్రాన్సిస్ట్ పాయింట్లలో 24 గంటలు నిర్వహిస్తామని వివరించినారు. ప్రజలు స్వచ్ఛందంగా పిల్లలకు వ్యాక్సిన్ ఇప్పించాలని ఎవరికి ఎలాంటి సమస్యలు ఉన్న వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉంటుందని తెలిపారు. వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయకుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## పేరిణి నాట్యకళ ఉచిత శిక్షణా శిబిరం2025

**వరంగల్ సిటీ అక్టోబర్ 11 ప్రభాతవార్త**



నగరంలోని స్థానిక ఏవివి ఉన్నత పాఠశాలలో పేరిణి నాట్యకళ ఉచిత శిక్షణా శిబిరం 2025 శనివారం స్కూల్ ప్రిన్సిపల్ ఎ.బుజంధర్ రెడ్డి ప్రారంభించారు. రంజిత్ కుమార్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు సంయుక్తంగా నటరాజ స్వామికి పూజ చేసారు. నటరాజ కళా కృష్ణ నృత్య జ్యోతి అకాడమీ ప్రధాన కార్యదర్శి గజ్జెల నవ్యజ రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో "పేరిణి నాట్యకళ ఉచిత శిక్షణా శిబిరం 2025" నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేరిని నాట్యాచార్యుడు రంజిత్ కుమార్ విద్యార్థినిలకు కళాశాల పేద విద్యార్థులకు ఉచితంగా పేరిణి నాట్యంలో శిక్షణ ఇవ్వడం సంతోషం అన్నారు. 15 రోజుల ఈ శిక్షణ శిబిరంలో 60 మంది పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొనే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత అధ్యాపకులు వాసుదేవ్, కె. సునీల్, పేరిణి నాట్యంలో శిక్షణను అందించే యువ అధ్యాపకులు కుమారి బండారి వైష్ణవి, కుమారి పల్నాటి శ్రీజ, శ్రీ తోడెంగ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికలకు అన్ని సాధ్యమే

### -ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వాతిమురారి

**గార్ల,అక్టోబర్11,ప్రభాతవార్త:**




సాదించాలనే సంకల్పం, సరైన ప్రణాళిక, ఆచరణలో అమలు పెట్టే తత్వం ఉంటే అద్భుతమైన ప్రతిఫలాలు పొందవచ్చుని, లక్ష్యం ఉంటే సరిపొదని అందుకు తగ్గ శ్రమ ఉండాలని జిల్లా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వాతిమురారి అన్నారు. శనివారం అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలకేంద్రంలోని కస్తూర్భా గాంధీ పాఠశాల, జూనియర్ కళాశాలలో నిర్వహించిన సదస్సులో వారు పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా బాలికలు ఎదుర్కొంటున్న లింగ వివక్ష, చట్టపరమైన హక్కులు, బాల్యవివాహాలు, పరిశోధనలకు సంబందించి సాదించిన అభివృద్ధిని ప్రతిబింబించేలా ఉద్భోదించారు. 18లోపు వయసు ఉన్న బాలికలపై అసభ్యంగా ప్రవర్తిస్తే ఫోక్సో చట్టం కఠినంగా శిక్షిస్తుందని ఈ విషయంలో యువతకు అవగాహన కల్పించాలని పోలీసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో మంగమ్మ, ఎస్సై రియాజ్‌పాషా, న్యాయవాదులు కృష్ణారెడ్డి, విశ్వ, ప్రిన్సిపల్ ఉషారాణి, పంచాయతీ కార్యదర్శి రమేష్‌నాయక్, సిబ్బంది శ్రీనివాస్, కమ్యూనిటి మీడియెటర్స్ రామకృష్ణ, మురళి తారకరామారావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

**-వేట వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న సివిల్ జడ్జి:**

గార్ల మండలకేంద్రంలోని రామలింగేశ్వరస్వామి ఆలయాన్ని, మర్రిగూడెం వేట వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని జిల్లా కోర్టు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వాతి మురారి దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ మేరకు ఆలయ కార్యనిర్వహణ అధికారి పూర్ణకుంభం, సన్నాయి మేళాల నడుమ జడ్జిని ఆహ్వానించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి సంజీవరెడ్డి, అర్చకులు అచ్యుతాచార్యులు, ప్రవీణ్‌కుమార్, టిటిడి జిల్లా ప్రచార కమిటీ సభ్యులు రాములునాయక్, ఎస్సై రియాజ్‌పాషా, న్యాయమూర్తులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## కేయూ టీహబ్‌తో అవగాహన ఒప్పందం

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 11 ప్రభాతవార్త :**

హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన ఫార్మసీ కళాశాల స్వర్ణోత్సవ వేడుకల్లో మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వరంగల్ వంటి ద్వితీయశ్రేణి నగరాలను ఆవిష్కరణలు, ఇంక్యుబేషన్, స్టార్టప్‌లకుహబ్‌లుగా అభివృద్ధి చేయడానికి ప్రోత్సహించనున్నట్టు తెలిపారు. పూర్వవిద్యార్థుల మద్దతుతో కాకతీయ విశ్వవిద్యాలయం పునః కీర్తి సాధిస్తుందని మంత్రి తెలిపారు. ఆరంభదశలో కళాశాల అనేక సవాళ్లు ఎదుర్కొన్నప్పటికీ, నిబద్ధత కలిగిన అధ్యాపక బృందంతో భారత్‌లో టాప్ 10ఫార్మసీ కళాశాలల్లో ఒకటిగా నిలిచిందన్నారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి పూర్వఉపాధ్యాయులు విద్యార్థులపాత్ర ఎంతో గొప్పదని ప్రశంసించారు. వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ కె.ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ, రుసా వంటి సంస్థల మద్దతుతో విశ్వవిద్యాలయ ఫార్మసీ కాలేజ్ మరింత అభివృద్ధి చెందుతోందని తెలిపారు. ఇప్పటివరకు ఈ విశ్వవిద్యాలయం నుండి 600మందికి పైగా పీహెచ్.డీలు పూర్తిచేసినట్లు చెప్పారు. వారిలో చాలామంది పరిశోధకులు, ఉపాధ్యాయులు, స్టార్టప్ వ్యవస్థాపకులు, వ్యాపారవేత్తలు, ప్రభుత్వ యంత్రాంగంలో ఉన్నత స్థాయిలలో పనిచేస్తున్నారని వివరించారు. డిసెంబర్‌లో రాష్ట్రస్థాయి హ్యాకథాన్‌ను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. విశ్వవిద్యాలయం మద్దతుతో కే-హబ్, టీ-హబ్ అవగాహన ఒప్పందం అమలు చేస్తామన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో పనిచేసిన పూర్వ ఉపాధ్యాయులను సత్కరించారు. విద్యా, ప్రయోగశాలల అభివృద్ధిలో పూర్వవిద్యార్థుల మద్దతు ప్రశంసనీయం అన్నారు. సెప్టెంబర్ నెలలో విశ్వవిద్యాలయంలో, అలాగే సెప్టెంబర్ చివరిలో యుఎస్‌ఎలో పూర్వ విద్యార్థుల సమావేశాలు ప్రొఫెసర్ రెడ్డి వెల్లడించారు. డిసెంబర్‌లో విశ్వవిద్యాలయంలో మెగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం జరగనుందని తెలిపారు. కాకతీయ యూనివర్సిటీ ఫార్మసీ కళాశాల వారసత్వాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రశంసించారు. యూనివర్సిటీ తనపేరు, కీర్తిని తిరిగి తీసుకురావాలని, యూనివర్సిటీ పూర్వపు అధ్యాపకులు దార్శనికతను ఆయన ప్రశంసించారు. పూర్వ విద్యార్థుల సావనీర్ రెండు పుస్తకాలను కూడా విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జె.కృష్ణవేణి సహా అనేకమంది, ఫార్మసీ అల్యూమిని ప్రముఖులు పాల్గొన్నారు.



## ఘనంగా రామన్నపేట గ్రామ దేవతల 8వ వార్షిక మహోత్సవం

### ప్రత్యేక పూజలు నిర్వహించిన నగర మేయర్

**వరంగల్ సిటీ అక్టోబర్ 11 ప్రభాతవార్త**




నగరంలోని రామన్నపేట పాపయ్యపేటలో భూలక్ష్మి మ్మ శ్రీ లక్ష్మీ మ్మ పోతరాజు సహిత బొడ్రాయి (గ్రామ దేవతల) 8వ వార్షిక మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. బోనాల కార్యక్రమం సందర్భంగా నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన హోమం పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ప్రసాద పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ అడువాల గిరిధర్, భద్రకాళి ఆలయ ధర్మ కర్త ఒరుగంటి పూర్ణ, వడ్నాల నరేందర్, హరినాథ్, వెంకటేశ్వర్లు, గొల్ల రాజయ్య, పూజారి కుమార స్వామి లోకేష్ రుద్ర శ్రీను, తాళ్ళపెల్లి సంతోష్, ముప్పు సతీష్, ఆర్ పి లు బొడ్రాయి ప్రతిష్ఠాపన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బెదిరింపులకు పాల్పడిన మాజీ కార్పొరేటర్

### మిల్స్ కాలనీ పోలీసులను ఆశ్రయించిన బాధితుడు


**వరంగల్ క్రైం అక్టోబర్ 11 ప్రభాతవార్త**



చేసిన తప్పును కప్పి పుచ్చుకోడానికి మరో తప్పులకు తెర లేపిన ఓ కార్పొరేటర్ భర్త ఆగడాలకు హద్దు అదుపు లేకుండా పోతోంది. శనివారం గ్రేటర్ వరంగల్ 38వ డివిజన్ కార్పొరేటర్ భర్త మాజీ కార్పొరేటర్ భైరబోయిన దామోదర్ అనుచరులపై స్థానిక పోలీస్ స్టేషన్లో భాధితుడు ఫిర్యాదు చేసిన ఘటన చోటు చేసుకుంది. బాధితుడు భైరబోయిన శివాజీ తెలిపిన వివరాల ప్రకారం సోషల్ మీడియా న్యూస్ కటింగ్స్ పోస్ట్ చేస్తావా అని నేరుగా ఫోన్లో భయభ్రాంతులకు గురి చేసినట్లు తెలిపారు. అదే డివిజన్ కు చెందిన మరో యువకుని దాడి చేసినట్లు ప్రచారం సాగుతోంది. మాజీ కార్పొరేటర్ అనుచరులు భయ భ్రాంతులకు గురి చేసినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. రోజుకు రోజుకు డివిజన్ లో కార్పొరేటర్ భర్త అరాచకాలు పెరుగుతున్నాయని వాపోతున్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమార్జన చేస్తున్నట్లు తెలుపుతున్నారు. గత పది సంవత్సరాలుగా డివిజన్ సమస్యలను పక్కన పెట్టి పంచాయతీలతో కాలాతీతం చేస్తున్న అధికార పార్టీ నాయకుడు, అనుచరులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ధన్ ధాన్యకృషి యోజన పథకం ప్రారంభించిన ప్రధాని మోడీ

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
వ్యవసాయ ఉత్పాదకత పెంపు, నీటిపారుదల సౌకర్యాల మెరుగుదల, రైతులకు సులభతర రుణాల కల్పన మొదలగు అంశాలతో రూపొందించిన



ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పథకానికి దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన వందజిల్లాల్లో అమలు చేసేందుకు ఢిల్లీ నుండి వర్చువల్‌గా భారతదేశ



ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ పథకాన్ని శనివారం ప్రారంభించారు. ఈ ప్రారంభ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని జనగామ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాకలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, వ్యవసాయ, అనుబంధశాఖ అధికారులు, పాక్స్ చైర్మన్, సీఈఓ, సంఘసభ్యులు, ఆయిల్‌ఫెడ్ అధికారులు, ఐకేపీ మహిళలు, అన్ని మండలాల నుండి రైతులు వీక్షించారు.

# డీసీసీ అధ్యక్ష ఎన్నికకు కసరత్తు..

### - పార్టీ శ్రేణుల అభిప్రాయాలు తెలుసుకుంటున్న అబ్జర్వర్లు

**జనగామ టౌన్, అక్టోబరు 11 ప్రభాతవార్త :**
సంఘటన్ సృజన్ అభియాన్ – తెలంగాణ కార్యక్రమం థీమ్‌తో టీపీసీసీ ఆదేశాలమేరకు కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లాశాఖ అధ్యక్షులు ఎన్నికకోసం అధిష్టానం శనివారం కసరత్తును ప్రారంభించింది. అందులో భాగంగా డిసిసి అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏఐసీసీ అబ్జర్వర్ దేబాసిస్ పట్నాయక్, టీపీసీసీ అబ్జర్వర్లు ఎమ్మెల్యే శంకరయ్య, ఎం.డి.అవేజ్, శ్రీకాంత్‌యాదవ్, జువ్వాడి ఇంద్ర పాల్గొని దరఖాస్తు ఫారంను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అబ్జర్వర్లు మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన నాయకత్వాన్ని ప్రజలద్వారానే ఎంపిక చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈస్ఫూర్తితో ఏఐసీసీ అబ్జర్వర్లు తెలంగాణలోని ప్రతీజిల్లాలో నాయకులతో నేరుగా మాట్లాడి అభిప్రాయాలను సేకరిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ కమిటీ జిల్లాఅధ్యక్ష పదవికి ఆసక్తిగల ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చని, ప్రతి నాయకుడితో తాము వ్యక్తిగతంగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకుంటామని తెలిపారు. సేకరించిన సమాచారాన్ని టీపీసీసీ, ఏఐసీసీకి నివేదిస్తామన్నారు. ప్రస్తుత జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కూడా అధికారికంగా తన దరఖాస్తును ఏఐసీసీ, టీపీసీసీ అబ్జర్వర్లకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, మండల, పట్టణ కాంగ్రెస్ కమిటీఅధ్యక్షులు, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.




# శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి ఆలయంలో వారకళ్యాణం

**చిల్పూర్, అక్టోబరు 11 ప్రభాతవార్త :**
శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం సందర్భంగా అత్యంత వైభవంగా అర్చకులు వారకళ్యాణాన్ని ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛరణలతో అర్చకులు వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారి కళ్యాణానికి వివిధ గ్రామాలు, పట్టణాల నుంచి



భక్తులు అధికసంఖ్యలో హాజరై స్వామివారి ఆశీర్వచనాలతోపాటు తీర్థప్రసాదాలు స్వీకరించారు. కళ్యాణం అనంతరం హన్మకొండ వాస్తవ్యులైన నాగేశ్వర్‌రావు- విజయలక్ష్మీ దంపతులు రూ.25వేలు విరాళం అందించగా, చిల్పూర్ వాస్తవ్యులు బోల్గాం శివశంకరయ్య-నాగేంద్రమ్మ, అదేవిధంగా హైదరాబాద్‌కు చెందిన సిహెచ్.నాగేశ్వర్- ఉమారాణి, వలబోజు వెంకటేశ్వర్లు – పద్మావతి అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో దేవాలయ ట్రస్టు బోర్డుచైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, ధర్మకర్తల మండలిసభ్యులు గణగోని రమేష్, వేముల వెంకటేశ్వర్లు, గోలిరాజశేఖర్, సూపరింటెండెంట్ వెంకటయ్య, ముఖ్యఅర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మళ్లీ ఎగిరేది తెలంగాణ జెండానే...

**రఘునాథపల్లి, అక్టోబరు 11 ప్రభాతవార్త :**
తెలంగాణలో మళ్లీ ఎగిరేది తెలంగాణ జెండా అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. శనివారం మండలంలోని శివాజీనగర్ గ్రామానికి చెందిన గ్రామశాఖ అధ్యక్షుడు నర్సింగరావు, మాజీ సర్పంచ్ శివరాత్రి



కొమురయ్య ఆధ్వర్యంలో పలువురు యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. స్టేషన్‌ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పార్టీలో చేరిన నాయకులకు బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ రాజయ్య, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేస్తోందన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కేవలం కె.సి.ఆర్ నాయకత్వంలోనే సాధ్యం అన్నారు. ఈ విషయాన్ని గ్రహించిన యువత బీఆర్ ఎస్ పార్టీలోకి పెద్ద ఎత్తున చేరడం ఆనందదాయకం అన్నారు. అలాగే, రాబోయే రోజుల్లో మీ అందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కృష్ణయ్యను కలిసిన బీసీనేత పండుగ హరీష్

**జనగామ కల్చరల్, అక్టోబరు 11 ప్రభాతవార్త :**
బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టేను తీవ్రంగా నిరసిస్తూ, బీసీ సంక్షేమ యువజన విభాగం జనగామ జిల్లా తరఫున ఈ నెల 14న రాష్ట్రవ్యాప్తంగా ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చిన తెలంగాణ బంద్‌కు మద్దతు తెలుపుతున్నామని జిల్లా అధ్యక్షుడు పండుగ హరీష్ ముదిరాజ్ ప్రకటించారు. హరీష్ ముదిరాజ్ తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యాలయంలో బీసీ నాయకుడు ఆర్. కృష్ణయ్యను కలసి బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టేకు వ్యతిరేకంగా జరుగుతున్న రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి జనగామ జిల్లా తరఫున మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన అనంతరం హైకోర్టు స్టే ఇవ్వడం దుర్మార్గమైన చర్య అని తీవ్రంగా విమర్శించారు. బీసీ హక్కులు, రిజర్వేషన్ల రక్షణకోసం అన్ని బీసీ సంఘాలు, నాయకులు, యువత ఒక్కటై మిలియన్ మార్చ్ తరహాలో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. జనగామ జిల్లా వ్యాప్తంగా బంద్ విజయవంతం చేయడానికి బీసీ సంఘాలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, ప్రజాస్వామిక వర్గాలు చురుకుగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే ఈ బంద్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోపాటు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలపాలని కోరారు.






# బీజేపీలో చేరిన కాంగ్రెస్‌పార్టీ పీఏసీఎస్ డైరెక్టర్

**రఘునాథపల్లి, అక్టోబరు 11 ప్రభాతవార్త :**
రఘునాథపల్లి మండలంలోని ఖిలాషాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు, సింగిల్ విండో డైరెక్టర్ మేడిపల్లి వెంకటేశ్వర్లు శనివారం బీజేపీ జిల్లా కార్యాలయంలో పార్టీలో చేరగా జిల్లా



అధ్యక్షులు కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని బిజెపిలో చేరుతున్నారని, అలాగే బీసీ రిజర్వేషన్‌పై కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న మోసపూరిత వైఖరికి నిరసనగా బీసీలు కాంగ్రెస్ పార్టీని వీడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండలఅధ్యక్షులు పుప్పాల వేణుకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కావటి ముత్యాలు, జిల్లా కార్యదర్శి వల్లాల వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శి ఉడుత రంజిత్ యాదవ్, కట్ల సదానందం తదితరులు పాల్గొన్నారు.

# పైస రాజశేఖర్‌కి ఘనసన్మానం

**బచ్చన్నపేట, అక్టోబరు 11 ప్రభాతవార్త :**
జనగామ జిల్లా 10వ ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా బచ్చన్నపేట మండలానికి చెందిన పైస రాజశేఖర్‌ను ఘనంగా సన్మానించారు. జనగామ జిల్లా 10వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సోషల్ వాయిస్ ఫౌండేషన్, జనగామ రచయిత సంఘాల ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ సంబరాలు జరుపగా దానికి ముఖ్యఅతిథిగా స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పాల్గొని జిల్లా ఉద్యమ కారులకు సన్మానం చేశారు. ఈసందర్భంగా జనగామ జిల్లా ఉద్యమకారులను శాలువతో సత్కరించటం జరిగింది.



# రాజకీయ లబ్ధి కోసమే బీసీలను ఆడుకుంటున్న కాంగ్రెస్ పార్టీ

## -బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్

నర్సంపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త

రాజకీయ లబ్ధి కోసమే బీసీలను కాంగ్రెస్ పార్టీ కీలు బొమ్మలుగా ఆడుకుంటుందని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉండి ఉద్యమిస్తుందని బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ అన్నారు. శుక్రవారం మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లో నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుపైన కాంగ్రెస్ పార్టీకి చిత్త శుద్ధి లేదన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు తక్షణమే రాజీనామా చేయాలన్నారు. బీసీలను మోసం చేస్తున్న రెండు జాతీయ పార్టీలు కాంగ్రెస్, బిజెపి రాజ్యాంగబద్ధంగా బీసీలకు 42 శాతం రాజకీయ, విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్



కల్పించాలన్నారు. అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా తీర్మానం చేసిన బిల్లులు, ఆర్డినెన్సీలు గవర్నర్ వద్ద, రాష్ట్రపతి వద్ద పెండింగ్లో ఉండగా కాంగ్రెస్ పార్టీ కుట్రపూరితంగా జీవో నెంబర్ 9ని విడుదల చేసి నేడు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు దక్కకుండా చేసిందిగౌరవ హైకోర్టులో, సుప్రీంకోర్టులో జీవో 9 నిలబడదని తెలిసి కూడా ఎన్నికల షెడ్యూల్, నోటిఫికేషన్ ఇచ్చి బీసీలను అవమానించిందన్నారు. రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, బిజెపి రెండు జాతీయ పార్టీలు పార్లమెంటులో చట్టం చేసి తొమ్మిదొవ షెడ్యూల్ ప్రకారం రిజర్వేషన్ లను రాజ్యాంగబద్ధంగా బీసీలకు విద్య, ఉద్యోగ రాజకీయ అవకాశాలు కల్పించాన్నారు. ఉద్యమ పార్టీగా బిఆర్ఎస్ ఎల్లప్పుడూ బీసీల కోసం గొంతెత్తుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాజీ ఎంపీపీ నల్ల మనోహర్ రెడ్డి, సీనియర్ నాయకులు మచ్చిక నరసయ్య, బిఆర్టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్ రెడ్డి, పట్టణ ప్రచార కార్యదర్శి మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్, బీసీ సంఘం అధ్యక్షుడు పుల్లూరి స్వామి గౌడ్, మాజీ కౌన్సిలర్స్ దేవోజు సదానందం, శివరాత్రి స్వామి, ఎండి పాషా, గందె చంద్రమోళి రామా సాయం సుధాకర్ రెడ్డి, పెండ్యాల యాదగిరి రాయరాకుల సారంగం, బీరం నాగిరెడ్డి, నాయకులు కొల్లూరి లక్ష్మీ ్మనారాయణ తదితర బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పరామర్శించిన జిల్లా కలెక్టర్

నర్సంపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త



నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తల్లి దొంతి కాంతమ్మ మృతిచెందగా వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్యశారద శనివారం హన్మకొండ లోని వారి నివాసంలో కాంతమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించి, తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## బస్‌చార్జీలు పెంచడాన్ని విరమించుకోవాలి

చెన్నారావుపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త

ఉన్నఫలంగా రాష్ట్ర ప్రభుత్వం పెంచిన ఆర్టీసి బస్‌చార్జీలను విరమించుకోవాలని ఎంసిపిఐయు మండల కన్వీనర్ జన్ను రమేష్ అన్నారు. ఛార్జీలు పెంచడాన్ని నిరసిస్తూ ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ ఇది సామాన్య ప్రజలను ఇబ్బంది పెట్టడమే అని అన్నారు. ఒకవైపు నిత్యవసర ధరలు పెరుగుతుంటే మరోవైపు ఛార్జీలు పెంచడం అమానుషమన్నారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయక ఇలా ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభించడం విడ్డూరంగా ఉందన్నారు. సామాన్య ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం పెంచిన ఛార్జీలను తగ్గించాలన్నారు.

## ఎమ్మెల్యే దొంతిని పరామర్శించిన నాయకులు

ఖానాపురం, అక్టోబర్ 11, ప్రభాతవార్త



మండలం లోని మనుబోతుల గడ్డ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇటీవల ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తల్లి కాంతమ్మ మృతిచెందగా మృతురాలి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళ్లర్పించారు.ఈ కార్యక్రమంలో మనుబోతుల గడ్డ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కమలోద్దీన్ , సీనియర్ నాయకులు మేకల వరదయ్య ,గోవిందు కుమారస్వామి,మహబూబ్ పాషా ,సాహెబ్ ఉసేన్, వల్లెపు శ్రీను కరీం పాషా,మంచే అశోక్‌యువజన నాయకులు ఆబోతు రవికుమార్ వల్లేపు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దొంతిని పరామర్శించిన మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

నర్సంపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త

ఇటీవల నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తల్లి దొంతి కాంతమ్మ అనారోగ్యంతో మరణించగా శనివారం భారీ నీటి పారదాల, పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి కాంతమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచందర్ నాయక్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, వరంగల్ కూడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఖాదర్‌పేట కాంగ్రెస్ నాయకుల సంతాపం

చెన్నారావుపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త



మండలంలోని ఖాదర్‌పేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కలిసి పరామర్శించి ఎమ్మెల్యే తల్లి మృతిపట్ల సంతాపం తెలిపారు.ఇటీవలే ఎమ్మెల్యే తల్లి కాంతమ్మ మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు గ్రామ పార్టీ అధ్యక్షులు గూడ మహేందర్ ఆధ్వర్యంలో వారు ఎమ్మెల్యే స్వగృహానికి చేరుకొని మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆ పార్టీ నాయకులు చాపల మధూకర్, పెంతల రాజు, నిలిగొండ సూరయ్య, ఉప్పుల దేవేందర్, పెండ్లి రాజేందర్, చెవ్వ మల్లయ్య, కూస కుమారస్వామి, రవి, రాజ్‌కుమార్, కేశపాక మల్లయ్య, వద్దె రాజు, ముస్కు రాజు, చిట్టె రవి, రఘు, సాయిబాబా తదితరులు ఉన్నారు.

## ఏడాది పూర్తికావడంతో ఉపాధ్యాయుల స్వీట్ల పంపిణి

చెన్నారావుపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త

ఉద్యోగంలో చేరి ఏడాది పూర్తి కావడంతో నూతన ఉపాధ్యాయులు శనివారం స్వీట్ల పంపిణి చేపట్టారు. డీఎస్సి 2024లో నియమితులైన నూతన ఉపాధ్యాయులు వారి యొక్క సర్వీసు ఏడాది పూర్తయింది. దీంతో మండలంలో పనిచేస్తున్న నూతన ఉపాధ్యాయులు స్థానిక ఎంఆర్‌సి కార్యాలయం వద్దకు చేరుకొని ఎంఈవో బైరి సరళ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ అంతలోనే ఏడాది పూర్తయిందని వారంతా సీనియర్ ఉపాధ్యాయులతో కలిసి విద్యాప్రమాణాలు పెంపునకు కృషి చేయాలన్నారు. విధుల పట్ల అంఖిత భావం సార్ధకత ఉంటేనే తగిన గుర్తింపు ఉంటుందన్నారు. విద్యార్థుల సంఖ్యను పెంచుతూ మెరుగైన విద్య అందించేందుకు మరింత కృషి చేయాలన్నారు. కాంప్లెక్స్ హెచ్ఎంలు ప్రభాకర్‌రావు, పాపమ్మ, ఉపాధ్యాయులు బొమ్మెర సతీష్, జక్కుల సతీష్, అంబటి అక్షయ, వనిత, మహేష్, రాజు, పరమేశ్వర్, మధు బాబు, శ్వేతశ్రీలతో పాటు ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.




# బీసీలపై కపట ప్రేమ చూపుతున్న పాలకవరాలు

నర్సంపేట, అక్టోబర్ 11, ప్రభాతవార్త

బీసీలపై పాలకు వర్గాలు కపట ప్రేమను చూపుతూ మోసం చేస్తున్నాయని ఎంసిపిఐ(యు) నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి అన్నారు. శనివారం పట్టణంలోని అంగడి సెంటర్లో గల ఓంకార్ విగ్రహం ఎదుట ఎంసిపిఐ(యు) నాయకులు నిరసన తెలిపి ఆందోళన చేపట్టారు. హైకోర్టు స్టేను నిరసిస్తూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ,ఆందోళన చేపట్టిన అనంతరం కొత్తకొండ రాజమోళి మాట్లాడుతూ రాష్ట్రంలో 56శాతంఉన్న బీసీలు 42 శాతం బీసీ రిజర్వేషన్ కు హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం జీవో 9 తీసుకొచ్చి చట్టబద్ధత లేకుండా ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చి, న్యాయస్థానంలో నిలబడకుండా చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలోని



షెడ్యూల్ 9 లో బిసి రిజర్వేషన్లను చేర్చి చట్టబద్ధత కల్పించాలన్నారు. తరతరాలుగా అగ్రవర్ణాలు, అగ్రకులాలు చట్టసభలను శాసిస్తూ బీసీ, ఎసీ,ఎస్టీ, మైనార్టీ సామాజిక వర్గాలను అణచివేస్తున్నాయని, బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నాయన్నారు. బీసీ జనాభా కనుగుణంగా రిజర్వేషన్లపై రాజకీయాలకు అతీతంగా ప్రజానికం సమరశీల ఉద్యమాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు . మనువాద , ఫాసిస్ట్ పాలకవర్గాల కుట్రలో బీసీ ప్రజలు బలౌవుతున్నారని ,హైకోర్టు ఇచ్చిన స్టేను ఎత్తివేసేందుకు కేంద్రంలోని బిజెపి , రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీలు కృషి చేయాలన్నారు .ఒకవైపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించక పోవడం మూలంగా గ్రామాల్లో సమస్యలు తిష్టవేశాయని , స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించేందుకు తగు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసిటియు జిల్లా కోశాధికారి ఎండి మా షూక్, ఎంసిపిఐ(యు) చెన్నారావుపేట మండల కన్వీనర్ జన్ను రమేష్, ఏఐఎఫ్‌డిఎస్ విద్యార్థి సంఘం గర్ల్స్ కన్వీనర్ గణిపాక బిందు, ఏఐఎఫ్‌డిఎస్ డివిజన్ కమిటీ సభ్యులు అజయ్ పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

# ప్లాస్టిక్ ను తగ్గించి కాటన్ బ్యాగులు వాడాలి

**ఐసిడిఎస్ సూపర్వైజర్ జయప్రద**

**చిట్యాల ఘనంగా పోషణ మాస ఉత్సవాలు**

**చిట్యాల, అక్టోబర్ 11 ప్రభాతవార్త :**



క్యాన్సర్ మహమ్మారి ప్లాస్టిక్ ను నిషేధించి, కాటన్ బ్యాగులు, వాడాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ జయప్రద అన్నారు. మండల కేంద్రంలోని ఒకటవ అంగన్ వాడి కేంద్రం ఆధ్వర్యంలో శనివారం పోషణ మాస ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ప్లాస్టిక్ వస్తువులకు బదులుగా ఇత్తడి స్టీలు రాగి బాటిల్లను ఉపయోగించాలని సూచించారు. ఇండ్లల్లో కిచెన్ గార్డెన్ పేరిట తోటలు పెంచుకోవాలని అన్నారు. పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం అలవాటుతోందని పేర్కొన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వేడి చేసిన నీళ్లను చల్లార్చి తాగాలని అన్నారు. ఆకుకూరలను, ఊరగాయలను వ్యవసాయ పంటల్లో పండించి, తీసుకోవాలని అన్నారు. అనంతరం అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు పరిశుభ్రత ,ఆరోగ్యం, స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో పాల్గొని రాణించాలని తెలిపారు. సమతుల్ ఆహారం తీసుకోవాలని పేర్కొన్నారు. అపరిచిత వ్యక్తులతో సెల్ ఫోన్ లో మాట్లాడరాదని, మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు. గురువులు, తల్లిదండ్రుల ఆశయాల సాధన కోసం విద్యార్థినిలు క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు, కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయినీలు చింతల సంధ్యారాణి, భాగ్యలక్ష్మి ృ, ఉమా, కనకం సుజాత, భాగ్యమ్మ, అరుణ, రజిత, జ్యోతి, ఆశా వర్కర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## శాస్త్రీయ పరిజ్ఞానం కోసం విహారయాత్ర

**ప్రధానోపాధ్యాయుడు తిరుపతయ్య**

**చిట్యాల, అక్టోబర్ 11 ప్రభాతవార్త:**



విద్యార్థుల్లో శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించడానికి విజ్ఞాన విహారయాత్ర చేపట్టినట్లు నైన్ పాక ఎంపీపీ ఎస్ ప్రధానోపాధ్యాయుడు పాముకుంట్ల తిరుపతయ్య అన్నారు. పాఠశాలకు రెండవ శనివారం కావడంతో సెలవుల్లో విద్యార్థులను విజ్ఞాన విహారయాత్ర తీసుకువెళ్లాలని, తనతో పాటు ఉపాధ్యాయ బృందం నిర్ణయించినట్లు చెప్పారు. ఈ మేరకు రెండవ శనివారం సుమారు 40 మంది విద్యార్థులను హైదరాబాదులో ని సాలార్జంగ్ మ్యూజియం, చార్మినార్, సెక్రెటేరియట్, రాష్ట్ర ప్రభుత్వం



ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం, ట్యాంక్ బండ్ లను విద్యార్థులచే సందర్శించి, పలు అంశాలను వివరించినట్లు చెప్పారు. అనేక చారిత్రాత్మక ప్రదేశాలను ప్రత్యక్షంగా విద్యార్థులు చూసి, ఎంతో పరిజ్ఞానాన్ని అనుభవ పూర్వకంగా తిలకించినట్లు చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాల అయినప్పటికీ ప్రధానోపాధ్యాయులు తిరుపతయ్య, ఉపాధ్యాయ బృందం పాఠశాలలో సంయుక్తంగా కలిసి ప్రతి తరగతిలో డిజిటల్ క్లాసులను ఏర్పాటు చేసే ఉత్తమ విద్యను అందిస్తూ జిల్లా వ్యాప్తంగా ఉత్తమ పాఠశాలగా గుర్తింపు తెచ్చేందుకు కృషి చేస్తున్నారు. ఆకర్షణీయమైన తరగతి గదులతో పాటు, పాఠశాల ఆవరణలో ప్రకృతి అందాలను కనపరిచేలా తయారు చేశారు. పాఠశాల అభివృద్ధి కోసం జిల్లా స్థాయి అధికారులు తోడ్పాటును అందించాలని గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. విజ్ఞా విహారయాత్ర కు వెళ్లిన విద్యార్థులు తమ అనుభూతులను వ్యక్తం చేస్తూ, కేరింతలు కొడుతున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిల్ గవాస్కర్, ఈశ్రముద్దీన్, శ్యాంసుందర్, చిలక మారి సదానందం, హసీనా, రాజేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ

**భూపాలపల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త**

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ దిశ వారి ఆధ్వర్యంలో ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సహకారంతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. హెచ్ఐవి ఎయిడ్స్ కార్యక్రమం పైన జిల్లా వైద్య ఆరోగ్య సిబ్బంది మారి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ రాజేష్, దిశ క్లస్టర్ మేనేజర్ జ్యోతి, మారి స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు ఆఫీసర్ సదానందం తదితరులు పాల్గొన్నారు.



## భూపాలపల్లి ఏరియాను సందర్శించిన సోలార్ జిఎం

**భూపాలపల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త**



సింగరేణి సోలార్ జిఎం బి. సీతారామం భూపాల్ పల్లి ఏరియాలోని 10 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టును శనివారం పరిశీలించారు . అదేవిధంగా నూతనంగా చేపట్టబోయే ఇంకొక 10 మెగావాట్ల స్థలాన్ని, పరికరాలను, ప్రాజెక్టు కావలసిన సలహాలు సూచనలు అధికారులకు వివరించారు. అదేవిధంగా, భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏరియా జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి మర్యాద పూర్వకంగా బీ సీతంరామంకు శాలువ కప్పి మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఏజీఎం మాల ఎర్రన్న, ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, బి అప్పారావు, ఎస్ ఈ ఈ అండ్ ఎం సోలార్, డి వై ఎస్ ఈ జి. వేణు, గోపినాథ్, ఎలక్ట్రికల్ ఇంజనీర్, ఫారెస్ట్ అధికారి, రాహుల్ పాల్గొన్నారు.

## హైకోర్టు స్టే తో అయోమయంలో పోటీ దారులు

**చిట్యాల, అక్టోబర్ 11 ప్రభాతవార్త:**

స్థానిక సంస్థల ఎన్నికల పై హైకోర్టు స్టే విధించిన సంగతి తెలిసిందే. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలని యుద్ధ ప్రాతిపదికన ముందుకొచ్చిన అభ్యర్థులు అయోమయానికి గురయ్యారు. కోర్టు స్టే తో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయో లేవో అనే అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు శుక్రవారం హైకోర్టు 50 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలు జరుపుకోవాలని సూచనప్రాయంగా సూచించింది. అయితే హైకోర్టు ఇచ్చిన స్టే ప్రకారం ప్రభుత్వానికి రెండు వారాలు గడువును ఇస్తూ కౌంటర్ దాఖలు చేయాలని పిటీషనర్లను ఆదేశాలు జారీ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను సాధించేందుకు ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లేందుకు సన్నద్ధమవుతున్నట్లు తెలుస్తుంది. అయితే ఈ ప్రక్రియ అంతా మోసమని, ఇది ముమ్మాటికి సాధ్యం కాని అంశమని ప్రతిపక్ష పార్టీలు దుమ్మెత్తి పోస్తున్నాయి. . గవర్నర్ వద్ద పెండింగులో ఉన్న బిల్లు అమలు అయ్యేంతవరకు వేచి చూడాల్సిందిగా సూచించారు. ప్రభుత్వం గడువు కోరకుండా, ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేయడం సరైన నిర్ణయం కాదని మండిపడుతున్నారు. హైకోర్టు ఇచ్చిన స్టే ప్రకారం నెల రోజులు పోటీ చేయాలనే అభ్యర్థులు వేచి చూడవలసిందే, తర్వాత ఎలాంటి న్యాయపరమైన తీర్పులు వస్తాయో వేచి చూడాల్సిందే.. అయితే స్థానిక సంస్థల ఎన్నికలు ఈ మధ్యకాలంలో ఉండబోవని డిసెంబర్, లేదా జనవరి నెలలో జరిగే అవకాశాలు ఉంటాయని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. 50 శాతం రిజర్వేషన్ల తో ప్రభుత్వం ఎన్నికలు జరిగితే, సునాయా సంగా ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించుకోవచ్చు అని భావిస్తున్నారు.

# సమాచార హక్కు చట్టం పటిష్టంగా అమలు

**భూపాలపల్లి, అక్టోబర్ 11, ప్రభాతవార్త**

భూపాలపల్లి ఏరియాలో సమాచార హక్కు చట్టం ప్రతిష్టంగా అమలు చేస్తున్నట్లు సింగరేణి జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి వెల్లడిం చారు. భూపాల పల్లి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాల యంలో నిర్వహించినటువంటి సమాచార హక్కు చట్టం వారోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథి గా విచ్చేసి సమాచార హక్కు చట్టం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ అధికారులతో ప్రతిజ్ఞ చేశారు. అనంతరం జియం మాట్లాడుతూ .... సమాచార హక్కు చట్టం అనేది ప్రజాస్వామ్య భారతదేశంలో పారదర్శకత మరియు జవాబుదారీతనానికి ఒక బలమైన సాధనంఅని అన్నారు . ఈ చట్టం ప్రజలకు తమ హక్కులను తెలుసుకునే మరియు ప్రభుత్వ విధానాల గురించి సమాచారం పొందే అవకాశాన్ని కల్పిస్తుందన్నారు . ఇది ప్రజల సాధికారతకు మరియు ప్రభుత్వంలో విశ్వాసాన్ని



పెంపొందించడానికి ఒక మైలురాయిగా నిలుస్తుంది అని తెలియజేశారు . భూపాలపల్లి ఏరియా లో ఈ చట్టాన్ని అమలు చేయడంలో ఎల్లప్పుడూ ముందుంటుంది అని అన్నారు . 2024 సంవత్సరంలో, భూపాలపల్లి ఏరియా లో మొత్తం 44 ఆర్ టి ఐ దరఖాస్తులు వచ్చాయి అని , వీటిలో 43 దరఖాస్తులు సకాలంలో పరిష్కరించబడ్డాయని తెలియజేశారు . అదేవిధంగా, 2025 సంవత్సరంలో ఈ రోజు వరకు, మొత్తం 38 దరఖాస్తులు వచ్చాయని , వీటిలో 37 దరఖాస్తులు విజయవంతంగా పరిష్కరించబడ్డాయని తెలియజేశారు . ఈ పరిష్కారాలు ఉద్యోగుల పారదర్శకత మరియు సమర్థతతో పనిచేస్తున్నారని స్పష్టంగా కనబడుతుందని తెలియజేస్తుదని, అయినప్పటికీ, మనం ఇంకా మెరుగైన సేవలను అందించడానికి కృషి చేయాలన్నారు . ఒక్క దరఖాస్తు కూడా పెండింగ్లో ఉండకూడదని తెలియజేశారు. ఇది సింగరేణి సంస్థ లో ప్రధ్యర్థకత ను నిర్ధారిస్తుందన్నారు . మనం అందరం కలిసి, ఈ చట్టాన్ని బలోపేతం చేయడానికి మరియు ప్రజలకు సమాచారం సకాలంలో, సమర్థవంతంగా అందించడానికి కట్టుబడి ఉండాలన్నారు . ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జిఎం కవీంద్ర, ఏజిఎం( సివిల్) రవికుమార్, డీజీఎం పి.రాజేశ్వర్ , ఏజిఎం మాల ఎర్రన్న . పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, పర్చేస్ అధికారి ప్రదీప్, ఎస్టేట్ అధికారి, కార్తీక్, డివైపియం గుండు రాజు, పర్సనల్ ఆఫీసర్, విశ్రాంత్, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ సూచించారు. శనివారం ఎస్పి మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల ఇటీవల కొత్త తరహా సైబర్ మోసాలకు పాల్పడుతున్నారని సోషల్ మీడియా, మ్యాట్రిమోనియల్ ప్లాట్‌ఫారాలను దుర్వినియోగం చేస్తున్నారన్నారు. ఇటీవల తెలంగాణలో ఒక బాధితుడు 7.7కోట్లు నష్టపోయాడన్నారు. సైబర్ నేరగాళ్లు ఆకర్షణీయమైన ప్రొఫైళ్లను మ్యాట్రిమోనియల్ సైట్లల్లో, సోషల్ మీడియాలో విదేశాల్లో ఉన్న ప్రొఫైల్స్‌ను సృష్టిస్తారన్నారు. తరహా సంప్రదిస్తూ నమ్మకం సంపాదించి వివాహ వాగ్దానం చేస్తారన్నారు.



నమ్మకం పొందిన తర్వాత క్రిప్టో, ఫారెక్స్, స్టాక్స్, స్టార్టప్ ఎగుమతి వ్యాపారం వంటి లాభదాయక పెట్టుబడులు పెట్టమని ప్రలోభపెడుతారన్నారు. నకిలీ యాప్‌లు, వెబ్‌సైట్లు చూపించి మొదట చిన్నమొత్తంలో లాభాలు చూపిస్తారన్నారు. పెద్దమొత్తాలు పెట్టిన తర్వాత యాప్‌లు మూసివేస్తారన్నారు. వ్యక్తిగత, బ్యాంక్, ఆర్థిక వివరాలు ఆన్‌లైన్‌లో తెలియని వ్యక్తులతో పరిచయాలు పెంచుకోవద్దన్నారు. అనుమానాస్పదమైన ఏదైనా మోసం జరిగితే వెంటనే జాతీయ సైబర్‌క్రైమ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1930కు సమాచారం ఇవ్వాలన్నారు.

మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## కమ్యూనిటి మీడియెటర్లు ప్రముఖ పాత్ర పోషించాలి

**-ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వాతిమురారి**

గార్ల, అక్టోబర్11,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ద్వారా శిక్షణ పొందిన కమ్యూనిటి మీడియెటర్లు తమ వద్దకు వచ్చిన కమ్యూనిటి వివాదాలను పరిష్కరించడంలో చురుకైన పాత్ర పోషించాలని మహబూబాబాద్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి స్వాతి మురారి పిలుపునిచ్చారు. శనివారం గార్ల మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో న్యాయమూర్తి కమ్యూనిటి మీడియేషన్ కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పూర్వకాలంలో కమ్యూనిటి పెద్దల మాటకు ఎంతో గౌరవం ఉండేదని, గ్రామాల్లోని రచ్చబండ పంచాయతీలలో వారిచ్చే తీర్పులకు ఇరుపక్షాలు దానికి కట్టుబడి ఉండేవని ఈ రోజుల్లో వ్యవస్థ మారిందన్నారు. ఇతర రాష్ట్రాల్లో కమ్యూనిటి మీడియెషన్ కేంద్రాలు సత్ఫలితాలు ఇవ్వాయని తద్వారా తెలంగాణలో అమలు చేయడం జరుగుతుందన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో కమ్యూనిటి మీడియెషన్ సెంటర్లను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు వివిధ చట్టాలపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో మంగమ్మ, తహశీల్దారు శారధ, ఎస్సై రియాజ్‌పాషా, న్యాయవాదులు కృష్ణారెడ్డి, విశ్వ, పంచాయతీ కార్యదర్శి రమేష్‌నాయక్, సిబ్బంది శ్రీనివాస్, కమ్యూనిటి మీడియెటర్స్ రామకృష్ణ, మురళి తారకరామారావు, వెంకటేశ్వర్లు, నాయకులు, గ్రామస్తులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెంపుడు కుక్కల పట్ల జాగ్రత్త వహించాలి

**-సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్**

మహబూబాబాద్ టౌన్, అక్టోబర్11, ప్రభాతవార్త:



తగు సమయంలో పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయించి వారి ప్రాణాలను కాపాడాలని సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అన్నారు. శనివారం పట్టణంలోని రజక బజార్‌లో నిర్వహించిన వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటి సర్వే నిర్వహించి గర్భిణి స్త్రీలను నమోదు చేయాలని, సమయపాలన పాటించాలని ఏఎన్ఎంలకు, ఆశాలకు సూచించారు. జాతీయ పోషణ మాసోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా పెంపుడు కుక్కల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని వాటికి తప్పకుండా వ్యాక్సిన్ వేయించాలని, లేనియెడల కుక్క గిరినా, కరిచినా రేబిస్ వ్యాధిన పడి మరణించే అవకాశం ఉందన్నారు. కుక్క కరిచిన వెంటనే సబ్బుతో శుభ్రంచేసి గాయంపై క్లాత్ చుట్టి టిటి ఇంజక్షన్ వేసుకోవాలని, అలాగే రేబిస్ వ్యాక్సిన్ వేసుకోవాలన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఉమారాణి, అరుణ, అంగన్వాడి టీచర్ రజిత, ఆశాలు పద్మ, కోమలత, కల్పన, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడిలకు కనీస వేతనాలు ఇవ్వాలి

మహబూబాబాద్ టౌన్, అక్టోబర్11, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడి టీచర్లకు కనీస వేతనాలు రూ.26వేలు ఇవ్వాలని సీఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు కోరారు. తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు మహసభ కన్నె సులోచన అధ్యక్షతన జరిగింది. ఈ సభలో ఆకుల రాజు మాట్లాడుతూ అంగన్వాడిలను అనేక రకాల పనులతో ఇబ్బందులకు గురిచేస్తున్నారని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు ఇవ్వడంలేదన్నారు. శ్రీవిద్య, నూతన విద్యావిధానం పేరుతో అంగన్వాడి వ్యవస్థలు నిర్వీర్యం చేయడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నాయని వీటికి వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడాలని కోరారు. అనంతరం ప్రాజెక్టు కమిటీ గౌరవ అధ్యక్షులుగా ధారా సుజాత, అధ్యక్షురాలిగా సరోజ, కార్యదర్శిగా రోజా, కోశాధికారిగా హేమ లతో పాటు మరో 20మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వివిధ సంఘాల నుండి సిఐటియు అనుబంధ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్‌లో పర్వతగిరి, అమనగల్ సెక్టార్‌కు చెందిన వెంకటమ్మ, భద్రమ్మ, ఇందిరా, ఉపేంద్ర, శ్రీలత, పార్వతి, జైరా నాయకత్వంలో పలువురు అంగన్వాడి టీచర్లు సిఐటియులో చేరగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రాజు, కుంట ఉపేందర్, యూనియన్ నాయకురాలు సులోచన వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి ధార స్నేహబిందు తదితరులు పాల్గొన్నారు.

## వర్చువల్ విధానంలో పిఎం ధన్ ధాన్య కృషియెజన్ ప్రారంభం

మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 11, ప్రభాతవార్త:

భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిఎం ధన్ ధాన్య కృషి యెజన పథకాన్ని వర్చువల్ విధానంలో శనివారం ప్రారంభించారు. మహబూబాబాద్ రైతువేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల, ఏడిఏలు శ్రీనివాసరావు, విజయచంద్ర, మరిపెడ ఆత్మ చైర్మన్ నల్లు సుధాకర్‌రెడ్డిలు వీక్షించారు. తెలంగాణలో నారాయణపేట, జనగామ, జోగులాంబ గద్వాల, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో ఈ పథకాన్ని అమలు చేయనున్నారు. ఈ పథకం ఆరేళ్ల పాటు కొనసాగుతుందని, జిల్లాలో మొదటి విడుతగా ప్రారంభించడం జరుగుతుందన్నారు. సాంప్రదాయ వ్యవసాయ విధానాలతో పాటు ఆధునిక పద్ధతులను ప్రోత్సహించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని మండలాల వ్యవసాయ అధికారులు, ఏఈవోలు పాల్గొన్నారు.



## పారువేట ఉత్సవంలో వేట వెంకటేశ్వరస్వామి

గార్ల, అక్టోబర్11, ప్రభాతవార్త:



మండలంలోని మద్దిగూడెం సమీపాన వెలసిన వేటవెంకటేశ్వర స్వామి పారువేట ఉత్సవాల్లో భాగంగా శనివారం అశ్వవాహనంపై వేట మార్గాన బయలుదేరారు. శ్రీదేవి భూదేవి సమేత వేట వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారికి అభిషేకాలు నిర్వహించి ఉదయం 8గంటలకు నిత్యహోమం, బలిహరణ తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ ప్రజలను కరుణించడానికి వెంకటాద్రి తిరుమల ఆనంద నిలయం నుండి దిగివచ్చి శ్రీవారు గార్లలోని రామాయణం వెంగలయ్య కోరిక మేరకు వారి వంశం నిరంతరం సేవా భాగ్యం ప్రసాదించుటకు వారి అమ్మాయిని వివాహం చేసుకొని స్వయంభుగా ఇక్కడ వెలసినట్లు పురాణాల ఆధారంగా తెలుస్తుందన్నారు. ఆలయంలో రాత్రి 8.30గంటలకు మహా పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ఉత్సవంలో అర్చకులు గోవిందాచార్యులు, అచ్యుతాచార్యులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి గూడూరు సంజీవరెడ్డి, భూక్య కస్నానాయక్, రాములు, మల్లం వంశీయులు, కోట వంశస్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నేటి బాలికలే భావి భారత దీపికలు

**-సామాజిక కార్యకర్త బీరెడ్డి రమేష్**

బయ్యారం, అక్టోబర్11, ప్రభాతవార్త:



నేటి బాలికలే రేపటి భావి భారత దీపికలని సామాజిక కార్యకర్త బీరెడ్డి రమేష్ అన్నారు. శనివారం ప్రపంచ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ ఆడపిల్లల హక్కులు, వారి నిత్య జీవితంలో ఎదుర్కొంటున్న సవాళ్ళు, సమస్యల గురించి చర్చించి తగు చర్యలు తీసుకొనేందుకు ప్రతియేటా ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహిస్తుందన్నారు. బాలికల సాధికారత కోసం వారి ఆరోగ్యం, పోషకాహారం, చదువుపై ప్రభుత్వం, సమాజం, స్వచ్ఛంద సంస్థలు కృషిచేయాల్సిన అవసరం ఉందన్నారు. బాల్య వివాహాలను ఏ దశలోనూ ప్రోత్సహించకూడదని, బాలికల విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. చదువుకునే స్వేచ్ఛ, నాణ్యమైన విద్య, నైపుణ్యాల బాలికలకు అందుబాటులో ఉన్నప్పుడే బాలికల భవిష్యత్తును అభివృద్ధి పథంలో చూడగలమని తెలిపారు.

# ఇండ్లు పంచె వరకు పోరాటం ఆగదు.

**దశలవారీగా ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తాం**

**సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండీ యాకుబ్,బొల్లం అశోక్**

తొర్రూరు అక్టోబర్ 11 ప్రభాతవార్త

పట్టణ కేంద్రంలోని దుబ్బ తండ వద్ద నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు పంచే వరకు పోరాటం ఆగదని ఎన్నికల ముందు ఇచ్చిన హామీ నీ అధికారులు నిలబెట్టుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి యాకుబ్,బొల్లం అశోక్ అధికారులను డిమా ండ్ చేశారు. శనివారం ఇండ్లను లబ్ధిదారులకు పంచాలని సిపిఎం పార్టీ తోరూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ ల వద్ద నిరసన తెలియజేశారు అనంతరం వారు మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంచే వరకు పోరాటం ఆగదని, అధికారుల మాట ప్రకారం ఎన్నికల కోడ్ తర్వాత ఇండ్లు ఇస్తామని ఇచ్చిన హామీని అధికారులు లబ్ధిదారులకు ఇల్లు పంచి మాట నిలబెట్టుకోవాలని వారు అధికారులను కోరారు. డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం పూర్తయి సరైనటువంటి రక్షణ లేక శిధిలావస్థకు చేరుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇండ్లు పూర్తయి సుమారు నాలుగు సంవత్సరాలు అయినా కూడా ఇండ్లు పంచడం లేదని, కాంగ్రెస్ హయాంలోనైనా ఇండ్లు పంపిణీ చేస్తారా లేదో అని లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారని వారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు వెంటనే స్పందించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన వారందరికీ పంచాలని లేనియెడల పోరాటం దశలవారీగా ఉధృతం చేస్తామని, హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు దోనుక దర్గయ్య, జమ్మల శ్రీను, రవి, సోమయ్య, అమీర్, పంపన శోభ, ఎడ్ల ధర్మయ్య, సాయిలు, వరలక్షి ్మ, శ్రీలత, షమీన, అరుణ,అమీనా, గుజ్జ రేణుక, భవాని నాగమణి రాధ, రేవూరి శ్రీను, అఖిల్, బండి వసంత, మంగళపల్లి కృష్ణ, అరుణ, తదితరులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి.. ప్రస్తుత ఎంపి ఈటల రాజేందర్‌పై..
## బిఆర్ఎస్ నేతలు ముప్పేట దాడి..

**బిసి రిజర్వేషన్‌లపై ముసలికన్నీరు వద్దు..**
**బిల్లును పార్లమెంట్‌లో అమోదింపచేయ్..**
**బిఆర్ఎస్ నేతల డిమాండ్**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, భారతీయ జనతా పార్టీలు చీకటి ఒప్పందం కుదుర్చుకుని బిసి రిజర్వేషన్‌లపై తెలంగాణ రాష్ట్ర ప్రజలను ఆగమాగంచేస్తున్నారని, ఈటల రాజేందర్ నిజంగా బిసి బిడ్డ అయితే ఇంత కాలంగా బిసిల కోసం మీరు చేసిన త్యాగాలు ఎమిటి..? రిజర్వేషన్‌లపై హుజురాబాద్‌లో మీరు ఎందుకు ముసలి కన్నీరు కారుస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ, బిజెపి పార్టీల తీరు చూస్తుంటే ప్రజల పక్కదారి పట్టించడానికి " నువ్వు కొట్టినట్లు చేయ్.. నేను ఏడ్చినట్లు చేస్తా.." అన్నట్లుగా ఈటల రాజేందర్ వ్యవహారశైలి ఉందని బిఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు జవ్వాజి కుమార్ (జెకె), ఇల్లంకుంట మాజీ ఎంపిటిసి విజయ్‌కుమార్, హుజురాబాద్ మాజీ వైస్ ఎంపిపి బండి రమేష్, వీణవంక మండల టిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ తాళ్లపెల్లి మహేష్ గౌడ్‌లు వేరు వేరు ప్రకటనలో ఈటల రాజేందర్ హుజురాబాద్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌పై అందులో 42శాతం రిజర్వేషన్‌లపై ఈటల రాజేందర్‌కు చిత్తశుద్ధి లేదంటూ బిఆర్ఎస్ నేతలు ఒక్కసారిగా ముప్పేట దాడి చేసారు. ఈటల రాజేందర్ బిసి బిడ్డ అయి ఉండి, రిజర్వేషన్‌ల కోసం రాష్ట్రంలో ఇంత గలాబా జరుగుతుంటే.. ఆయన భారతీయ జనతా పార్టీ తరుపున బిసిలకు చేసిన సేవ ఎంటని, నియోజకవర్గ ప్రజలు నవ్వుకుంటున్నారని వారు తమ ప్రకటనలో దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో 42శాతం బిసి బిల్లు చేసి పంపిస్తే.. బిజెపి పార్లమెంట్ సభ్యునిగా ఈ రాష్ట్ర బిసిల కోసం ఢిల్లీలో మీరు ఏం సహాయం చేసారని బిఆర్ఎస్ నేతలు వేరు వేరు ప్రకటనలో ప్రశ్నించారు. ఈటల రాజేందర్ హుజురాబాద్‌కు వచ్చి అసలు సిసలైన బిసిల పొట్టకొట్టారని, సంపూన్నుడైన ఈటల రాజేందర్ నువ్వు నిజమైన బిసిల పక్షపాతివైతే.. బిసిలకు మీరు చేస్తున్న సేవలేంటి..? ఎంతమంది బిసిలను 25ఏళ్లలో రాష్ట్రస్థాయి నేతలను చేసావు..? అంటూ వారు ప్రశ్నించారు. మొదటి నుండి ఈటల రాజేందర్ బిసిలను నోటితో పొగుడుతూ, నోసటితో వెక్కిరించడం అంటే ఇదే కదా అని వారు ప్రశ్నించారు. బిసిల పేరు చెప్పుకుని ఇప్పటికి ఎమ్మెల్యేగా, మంత్రిగా, పార్లమెంట్ సభ్యునిగా అన్ని పదువులు పొందావు. నీకు ఓట్లేసి గెలిపించిన ప్రజలకు నువ్వు ఏం చేసావు అంటూ ప్రశ్నించారు. హుజురాబాద్ గడ్డపై నీకు మమకారం ఉంటే ఇక్కడి ప్రజలపై విశ్వాసం ఉంటే గజ్వేల్ నుండి ఎందుకు పోటి చేసావో అని జవ్వాజి కుమార్, విజయ్‌కుమార్, బండి రమేష్, మహేష్ గౌడ్‌లు ఈటలను సూటిగా ప్రశ్నించారు. భారతీయ జనాతా పార్టీలో పట్టుంటే కరీంనగర్ పార్లమెంట్ టికెట్ ఎందుకు తెచ్చుకోలేదని హుజురబాద్ ప్రజలను వదిలిపెట్టి మల్కాజ్‌గిరి నుండి టికెట్ తెచ్చుకున్న ఈటల రాజేందర్. అక్కడ గెలుపొంది రెండు సంవత్సరాలలోపే అక్కడి ప్రజలు నీపై విరక్తి చెందడంతో మళ్లి హుజురాబాద్‌కు బాటలు పట్టావని బిఆర్ఎస్ నాయకులు తీవ్రంగా దుయ్యబట్టారు. అనాడు మంత్రిగా ఉంటూ, నీ కోళ్ల ఫారంల కోసం, దలితుల భూములను కబ్జా చేసి, వారి పొట్ట కొట్టడంతో బిఆర్ఎస్ నేత కేసిఆర్ నిన్ను పార్టీ నుండి బహిష్కరించి, నీపై కేసులు పెట్టడం నిజంకాదా..? అని బిఆర్ఎస్ నేతలు పలు ఆరోపణలు చేసారు. హుజురాబాద్ నియోజకవర్గలో మీకు ఎదురు తెరిగిన దళితులను పోలీసులతో థర్డ్ డిగ్రీ చేయించి, వారిని ఇబ్బందులకు గురి చేయడం నిజం కాదా...? ఉద్యమాకారులు ప్రవీణ్‌యాదవ్, బాలరాజులను ఎవరు హతమార్చారో.. మీకు తెలియదా...? బిసి కులంలో ముదిరాజ్ బిడ్డవైన నీవు బిసిగా చెప్పుకోవడానికి సిగ్గుపడుతావని బిఆర్ఎస్ నేతలు వారి వారి ప్రకటనలో తీవ్రంగా దుయ్యబట్టారు. హుజురాబాద్ నియోజకవర్గంలో ఇక్కడి ప్రజలు కేసిఆర్ బొమ్మ చూసి, ఏడుసార్లు మిమల్ని గెలిపిస్తే.. ఇక్కడున్న కార్యకర్తలను, నేతలను, ప్రజలను నట్టేట వదిలి, అధికారం కోసం మీరు మల్కాజ్‌గిరి వెళ్లడం నిజం కాదా..? మీ ఆస్తులను కాపాడుకోవడానికి మీరు రాజకీయాల్లో రంగులు పులుముతున్నారని బిసిగా ఉన్న ఈటల రాజేందర్ బిసి కులాలకు చేసిన ఉపకారమేమిటో..? ఆత్మవలోకనం చేసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ నేతలు ఈటల రాజేందర్‌కు హితవు పలికారు. ఇప్పటికైన తెలంగాణ రాష్ట్రంలోని బిసి కులాలపై మీకు చిత్తశుద్ధి ఉంటే 42శాతం బిసి రిజర్వేషన్ బిల్లును మీ బిజెపి ప్రభుత్వంతో మెప్పించి, ఒప్పించి బిల్లును అమోదింపజేయాలని, ముసలి కన్నీరు కార్చద్దని బిఆర్ఎస్ నేతలు డిమాండ్ చేసారు.









## అమాయక రైతులతో వ్యాపారుల ఇష్ట రాజ్యం

**అవసరం లేని మందులను రైతులకు అంటగడుతున్న వైనం .,**

నర్సింహులపేట అక్టోబర్11 ప్రభాతవార్త

ఆరు కాలం కష్టపడే రైతన్నకు అన్ని అవరోధాలు ఎదురవుతున్నాయి. మొన్నటి వరకు అకాల వర్షాలతో సతమతమైన రైతులకు ఒకవైపు యూరియా సంక్షోభం వేకువ జామున లేచింది మొదలు, రాత్రి వరకు యూరియా కొరకు జాగారం చేసిన సంఘటనలు చూశాం. పంట చేతికందుతుందో లేదోనని రైతులు ఆందోళన చెందుతున్న తరుణంలో , ఈ ఏడాది అయినా కలిసి వస్తుందేమోనని అన్నదాతలు ఎదురుచూస్తున్న వేళ ,అవసరం లేని మందులను షాపు నిర్వాహకులు పురుగు మందులను అంటగడుతూ పురుగు మందులు అమ్మి దుకాణా దారులు రైతులను నట్టేట ముంచుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. మహబూబాబాద్ జిల్లా నర్సిం హులపేట మండలంలోని మన గ్రోమోర్ సెంటర్ నిర్వాహకుల తీరు విస్మయానికి గురిచేస్తుంది.ఈసెంటర్ నిర్వాహకులకు అమాయక ప్రజలే టార్గెట్.అవసరంలేని మందులను అంటగట్టడంలో వీరిని మించిన వారే లేరు.వ్యవసాయ శాఖ అధికారులు సిఫారసు చేసిన మోతాదును మించి డోస్ పెంచి అమ్మడంలో వీరికి మించినవారు జిల్లాలో ఉండకపోవచ్చు. నర్సిం హులపేట మండలంలోని బొజ్జన్నపేట గ్రామానికి చెందిన జాగాటి రామ్మూర్తి తనకున్న రెండు ఎకరాల భూమిలో వరి పంట సాగు చేశాడు.వరి పంటకు రోగం తగలడంతో మన గ్రోమోర్ సెంటర్ కు వెళ్లాడు.వరిలో పురుగు చనిపోవుట గాను 20 పంపులకు ప్రోఫనోపాస్,ట్రైసైక్లో జోల్ కాంబినేషన్లో మందులను రైతుకు మన గ్రోమోర్ సెంటర్ వారు ఇచ్చారు.ఈనెల ఏడో తేదీన రైతు 20 పంపులు పిచికారి చేయడం జరిగింది.శనివారం పొలానికి వెళ్లి చూడగా పొలం మొత్తం ఎరుపు రంగులోనికి మారడంతో రైతు బిక్క ముఖంతో చుట్టుపక్క రైతులను సంప్రదించగా పురుగుమందు డోసు పెరగడంతో పొలం ఎండిపోయినట్లుగా నిర్ధారించారు. తనకు అధిక మోతాదు పురుగుమందును అంటగట్టిన గ్రోమోర్ నిర్వాకులపై వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయవలసిందిగా రైతు కోరుతున్నాడు. ఏవో వివరణ: మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్ ను ఫోన్లో సంప్రదించగా ప్రోపోనోపాస్ 50 ఈసీ పురుగుమందును 2 ్ధ మందును ఒక లీటర్ నీటితో కలిపి పిచికారి చేయాలని తెలిపాడు. పూర్తి సమాచారం తెలుసుకున్న తరువాతసంబదిత షాపు పై చర్యలు ఉంటాయని తెలిపారు.

## మానవహక్కుల వేదిక సదస్సు
## పోస్టర్ ఆవిష్కరణ..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

ఈనెల 12వ తేదిన హైద్రాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో ఉభయ రాష్ట్రాల స్థాయి బాలగోపాల్ 16వస్మారక సదస్సుకు చెందిన గోడ పత్రికను శనివారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో ఉమ్మడి జిల్లా మానవ హక్కుల వేదిక సహాయ కార్యదర్శి ఎస్ అచ్యుత్ కుమార్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మానవ హక్కుల వేదిక అచ్యుత్ కుమార్ మాట్లాడుతూ మానవ హక్కుల రంగంలో బాలగోపాల్ మూడు దశాబ్దాల పాటు ఆయన చేసిన విశేష కృషి నేడు తెలుగు రాష్ట్రాలలో ప్రజలు ఇంక మర్చిపోలేదని ఆయన అన్నారు. బాలగోపాల్ తన ఆలోచన విధానం కార్యచరణ ద్వారా మానవహక్కులు అందరు తమ ఆర్థిక, సామాజిక, లింగ స్థితిగతులతో సంబంధం లేకుండా అనుభవించే సమాజం కోసం ఆయన బతికినంత కాలం ఆరాటపడ్డారని అచ్యుత్‌కుమార్ అన్నారు. ఈ సదస్సులో రాష్ట్ర మానవ హక్కుల సంఘం నేతలు, విద్యావేత్తలు, సామాజిక వాదులు తీసుకునే నిర్ణయాలను ఆయన వెల్లడించారు. బస్తర్ ఎవరిది..? ఆదివాసీల కోసం భవిష్యత్తు కోసం పోరాటం.. ఎన్నికలు ప్రజాస్వామ్య వ్యవస్థకు సవాళ్లు.. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కొత్త తరహా భూ దొంగతనాలు అనేక అంశాలపై వక్తలు మాట్లాడుతారని అచ్యుత్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ చైతన్య, కె సదానందం, ప్రశాంత్, ఎసుబాబు, సమ్మయ్యలు పాల్గొన్నారు.



## విద్యా ఉపాధి అవకాశాలలో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ కోర్స్

*అక్టోబర్ 11 కాజిపేట్ మండల్(ప్రభాతవార్త)*

నిరుద్యోగ యువతీ, యువకులు ఆర్థిక ఇబ్బందులతో ఉన్నత చదువులు చదవలేక, పదవ తరగతి,ఇంటర్ విద్యతోనే ఆగిపోయి,ఆపద పొంచి ఉన్న పనుల వైపు, పరిశ్రమల వైపు పని చేయుటకు వెళుతుంటారు. అదేవిధంగా చాలామంది మహిళలు వివాహం తరువాత, చదువు కొనసాగించే అవకాశం లేక, వంటింటికి,బందీలవుతుంటారు.అయినప్పటికీ గౌరవప్రదమైన ఉద్యోగం చేస్తూ,మంచి జీవితం కొనసాగించాలని కోరుకుంటూ ఉంటారు. అటువంటినిస్సహాయుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేవలం 10వ తరగతి అర్హతతో, టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు ద్వారా ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ కోర్సు చేసుకోవడానికి అవకాశం కల్పిస్తుంది.ఈ కోర్సు పూర్తి చేసిన వారు బి.ఎడ్ డీ.ఎడ్, టెట్, ప్రిలిమ్స్ లాంటి ఉన్నత అర్హతలు లేకున్నప్పటికీ, గురుకుల వంటి ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ టీచర్ గా ఉద్యోగం సంపాదించుకోవడానికి అవకాశం కల్పిస్తుంది. పదవ తరగతి అర్హత ఉంటూ,45 సంవత్సరాల వయసు లోపు ఉన్న యువతీ, యువకులకు ఎవరైనా ఈ కోర్స్ కొనసాగించుకొనుటకు అవకాశం కల్పిస్తుంది. ఈ కోర్సు ఇంటి దగ్గర ఉంటూ పూర్తి చేయవచ్చు.ఎగ్జామ్స్ సందర్భంలో మాత్రమే భౌతికంగా హాజరు కావలసి ఉంటుంది. కోర్సు అనంతరం ప్రభుత్వం





ద్వారా వచ్చేటువంటి సర్టిఫికెట్ తో, డీఎస్సీ. గురుకుల టీచర్స్ వంటి ప్రభుత్వ ఉద్యోగాలలో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ టీచర్ జాబుసంపాదించుకొనుటకు అవకాశం కల్పించింది. అతి తక్కువ ఖర్చుతో, అతి తక్కువ సమయంలో, కోర్సు పూర్తి చేసే అవకాశం ఉన్నప్పటికీ, సరైన ప్రచారం లేక చాలామంది




యువతీ యువకులు ఈ కోర్స్ కి దూరంగా ఉంటున్నారు. అటువంటి వారి కోసమే హనుమకొండ నందు మోక్ష ఎడ్యుకేషనల్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా, అతి తక్కువ ఫీజుతో కోర్సు పూర్తి చేసుకోవడానికి గల కోచింగ్ ఇస్తున్నారు. ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ తరగతుల ద్వారా కోర్సు పూర్తి చేసుకోవచ్చు. పూర్తి వివరాలకు,సంప్రదించండి.9989531300 వి. బాల కృష్ణ,మోక్ష విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్.

## అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక లారీ పట్టి వేత

*ధర్మసాగర్ అక్టోబర్ 11 (ప్రభాతవార్త):*

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం రాయ గూడెం గ్రామంలో సరస్వతి మాత టెంపుల్ వద్ద శనివారం ధర్మసాగర్ సబ్ ఇన్స్పెక్టర్ దిలీప్ సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అదే సమయంలో అటుగా అక్రమంగా ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఉన్న ఇసుక లారీ జెసిబి తారాస పడగా వాటిని పట్టుకొని లారీ జెసిబి డ్రైవర్లను అదుపులోకి తీసుకొని విచారించగా అట్టి ఇసుకతో నింపబడిన లారీ యజమాని భూక్య యాదగిరి నివాసం తీగల తండాకు చెందినదని తెలుపగా వెంటనే అట్టి లారీ టిప్పర్ను జెసిబి ని పోలీస్ స్టేషన్ కు తరలించి జెసిబి యజమాని మాలోతు ఠాగూర్ లారీ డ్రైవర్ జెసిబి డ్రైవర్ల పై కేసు నమోదు చేశారు.

## గ్రూప్ I అధికారిని ఘనంగా సన్మానించిన మాజీ సైనిక అధికారులు

*అక్టోబర్ 11, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

ఇటీవల గ్రూప్ 1 ఉద్యోగం సాధించిన శీలం మేఘ ను మాజీ మిలిటరీ



అధికారులు ఘనంగా సన్మానించారు. హనుమకొండ భీమరం ఆమె ఇంట్లో శనివారం ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమం లో ఆమె తండ్రి మిలిటరీ అధికారి రఘు వీర్, మాజీ మిలిటరీ అధికారుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మల్లేష్ గౌడ్, ప్రభాకర్, అధిశేషులు, స్వామి, నారాయణ్, కృష్ణ మూర్తి, రవికుమార్, మహేందర్, జితేంద్ర కుమార్, నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ లో ఘనంగా వరల్డ్ ఎక్స్ పో 2025

*కరీంనగర్ రూరల్,(ప్రభాతవార్త):*

విద్యార్థులకు సామాజిక అవగాహన చాలా అవసరమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి.నరేందర్ రెడ్డి అన్నారు.శనివారం కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాలలో, అల్ఫోర్స్ వరల్డ్ ఎక్స్పో 2025 ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు.విద్యార్థులకు సామాజిక అవగాహన పెంపొందించడం




లక్ష్యంగా వివిధ కార్యక్రమాలను పాఠ్యాంశ ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులలో దాగిన ప్రతిభను వెలికి తీయడానికై ప్రత్యేకమైన కార్యక్రమాలను అమలు పరచడమే కాకుండా విశేషంగా ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సాహకాలను అందించడం జరుగుతుందని చెప్పారు. చాలామందికి ప్రపంచంలోని దేశాల గురించి అవగాహన ఉండకపోవడం చాలా విచారకరమని అన్నారు.విద్యార్థులకు ప్రపంచంలోని అన్ని దేశాలలో అమలుపరుస్తున్నటువంటి విద్యా విధానాలు, రాజకీయ పద్ధతులు, బోధనా పద్ధతులు ఉపాధి అవకాశాలు, పరిశ్రమలు, ఆహారపు అలవాట్లు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర అంశాల గురించి చాలా చక్కగా వర్ణించడం జరిగినదని తెలిపారు.కార్యక్రమంలో భాగంగా భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి మన ప్రపంచం మన అద్భుతం మన జీవితం నాటిక చాలా ఆసక్తిపరచింది.ప్రాంగణంలో వివిధ దేశాలకు సంబంధించినటువంటి వివిధ రకాల వస్తువులతో చాలా అందంగా అలంకరించారు. భారతదేశం, అమెరికా, రష్యా జపాన్, దుబాయ్, పారిస్, లండన్, చైనా, తదితర దేశాల గురించి ఆలోచింప చేసే విధంగా విద్యార్థులు చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## గురుకులం పేరెంట్స్ కమిటీ రద్దు..

*మానకొండూర్: (ప్రభాతవార్త):*

మానకొండూర్ మండలం దేవంపల్లి సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయంలో 202526 సంవత్సరానికి ఏర్పాటైన పేరెంట్స్ కమిటీని రద్దు చేస్తున్నట్లు ఇంచార్జి ప్రిన్సిపాల్ జగన్నాధం సర్క్యులర్ జారీ చేశారు.శనివారం గురుకులంలో పేరెంట్స్ కమిటీ సమావేశం ఉండగా,విద్యార్థుల తల్లిదండ్రులు గురుకులంకు చేరుకున్నారు.హాస్టల్ లో నెలకొన్న వివిధ సమస్యలపై చర్చించేందుకు తల్లిదండ్రులు సమాయత్తం అవుతుండగానే ఇంచార్జి ప్రిన్సిపాల్ పేరెంట్స్ కమిటీని రద్దు చేస్తున్నట్లు మైకులో తెలియజేశారు.కమిటీతో గురుకుల పాఠశాలకు ఎలాంటి ఉపయోగం లేదని,పేరెంట్స్ కమిటీతో పాఠశాలకు సాన్నిహిత్యం తగ్గిందని సర్క్యులర్లో పేర్కొన్నారు.కమిటీని రద్దు చేస్తున్నట్లు ప్రకటించడంతో తల్లిదండ్రులు ఖంగు తిన్నారు.సర్క్యులర్ లో పేరెంట్స్ కమిటీ చైర్మన్,మరో ఇద్దరు కమిటీ సభ్యులు సంతకాలు చేశారు.కమిటీ రద్దు చేస్తున్నట్లు ప్రకటించడంతో పేరెంట్స్ వెళ్లిపోయారు.కమిటీని రద్దు పేరెంట్స్ కమిటీని రద్దు చేసే అధికారం ఇంచార్జి ప్రిన్సిపాల్ కు లేదని కమిటీలోని కొందరు సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.




## మృతురాలి కుటుంబానికి పరామర్శ

*కేసముద్రం, అక్టోబర్ 11, ప్రభాతవా*

మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన తుమ్మ సరోజన ఇటీవల



అనారోగ్యంతో మరణించగా సమ్మిగౌడ్ శనివారం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. సరోజన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు సామల నర్సయ్య, ఎర్రం శెట్టి అశోక్,వాగంటి రామ్, మోడెం రాజు,రవి,శీను మహేందర్,నాని,సిద్దు పాల్గొన్నారు.

## మహిళల్లో జాతీయ భావాలు పెంపొందించేందుకు కృషి

*గూడూరు, అక్టోబర్ 11, ప్రభాతవార్త*

మహిళల్లో జాతీయ భావాలు పెంపొందించే లక్ష్యంతో రాష్ట్ర సేవికాసమితి కృషి చేస్తున్నదని సేవికా సమితి జిల్లా కార్యవాహిక పింగిలి స్వరూప అన్నారు. గూడూరులోని అరవింద విద్యాలయంలో శనివారం సేవికాసమితి ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా




స్వరూప మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ ప్రేరణతో 1936లో విజయదశమి రోజున సేవికా సమితి ఆవిర్భవించిందని, దేశ నిర్మాణంలో పురుషులతో పాటు మహిళలు కూడా సమానమైన బరువు భాధ్యతలు మోసేవిధంగా వారిలో ప్రేరణ కల్పించడమే లక్ష్యంగా పని చేస్తున్నదన్నారు. కుటుంబం ద్వారా పిల్లల్లో నైతిక విలువలు, సమాజం పట్ల శ్రద్ధాసక్తులు కల్పించడంలో మహిళలు ముఖ్య భూమిక పోషిస్తారని, కుటుంబ ప్రబోధన్ ద్వారా ఈ ప్రక్రియను కొనసాగించే ప్రయత్నం చేయడం జరుగుతున్నదన్నారు. కేవలం హక్కుల గురించి మాత్రమే మాట్లాడుతున్న పౌరులు తమ భాధ్యతలను కూడా గుర్తించి భాధ్యతాయుతమైన సమాజం నిర్మాణం కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కలిసి ఉంటే కలదు సుఖం అనే సూత్రాన్ని మహిళలు పాటించాలన్నారు. ఖమ్మం విభాగ్ భౌద్ధిక్ ప్రముఖ్ కవిడి రమేష్ మాట్లాడుతూ నేడు సమాజాన్ని పట్టి పీడిస్తున్న ప్లాస్టిక్ మహమ్మారిని వదిలించుకోవాలని, ప్రతి పౌరుడు తమ భాధ్యతగా తీసుకొని ప్లాస్టిక్ వినియోగాన్ని మానివేయాలని అన్నారు. నీటిని పొదుపుగా వాడుతూ భవిశ్యత్తు తరాలకు మార్గదర్శకంగా నిలవాలన్నారు. పర్యావరణ పరిరక్షణ కొరకు మొక్కలు నాటే కార్యక్రమాన్ని విరివిగా చేపట్టాలని కోరారు. ఈ వేడుకలో సేవికలు ప్రదర్శించిన అంశాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జూలూరు పావని, హంసావత్ త్రివేణి, దొడ్డ శ్రీలక్ష్మి సహా 88 మంది గృహిణులు, 39 మంది తరుణులు, 26 మంది సంఘ బంధువులు పాల్గొన్నట్లు స్వరూప తెలిపారు.

## చిగురుమామిడి ఎస్సై గా కొప్పుల స్వాతి

*చిగురుమామిడి, ప్రభాత వార్త:*

చిగురుమామిడి మండల పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై గా కొప్పుల స్వాతి శుక్రవారం రోజున విధుల్లో చేరి ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్సై సాయికృష్ణ వ్యక్తిగత సెలవులపై వెళ్లిన కారణంగా ఇంచార్జి ఎస్సై గా స్వాతి బదిలీపై చిగురుమామిడి కి వచ్చినట్లు తెలిసింది.

# రూల్స్ అతిక్రమించారో... ఇక జైలుకే..!

**- ట్రాఫిక్ రూల్స్ మరింత కఠినతరం**

**- ఇయర్‌ఫోన్ పెట్టుకున్నా ఫైన్**

**- చుక్కవేసుకొని డ్రైవింగ్‌చేస్తే కటకటాలే**

**- వాహనదారులపై కొరడా ఝుళిపిస్తున్న పోలీసులు**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

మద్యం సేవించి..... ఇయర్ ఫోన్స్ పెట్టుకొని ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం యువకులకు ప్యాషన్‌గా మారిపోయింది..... అయితే ఈ మధ్యకాలంలో పట్టణ కేంద్రం లో చాలామంది డ్రైవింగ్ చేస్తున్నప్పుడు చెవిలో ఇయర్‌ఫోన్ పెట్టుకొని పాటలు వినడం, కాల్స్ మాట్లడడం, వీడియోలు చూస్తున్నారు. దీంతో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే అవకాశం ఎక్కువగా ఉందని, అందుకే పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. వాహనదారులు, ఆటోలు, క్యాబ్, బైక్ ట్యాక్సీ డ్రైవర్లు రూల్స్ పట్టించుకోకపోతే జరిమానాలతో పాటు జైలుశిక్ష విధిస్తామని హెచ్చరికలు జారీ చేశారు. ఇప్పటికే విద్యాసంస్థలు ఎక్కువగా ఉన్నచోట యువకులపై ఎక్కువగా పోలీస్‌కేసులు నమోదైనట్లు పోలీసుల తనిఖీల్లో వెల్లడైంది. తల్లిదండ్రులు తమ పిల్లలకు అడిగినంత పాకెట్‌మనీ ఇవ్వడంతో జల్సాలకు అలవాటుపడి మద్యంమత్తుల్లో హద్దుమీరుతున్నట్లు తెలుస్తోంది. దీంతోపాటు తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇచ్చిన డబ్బులు ఏంచేస్తున్నారో గమనించక పోవడం ప్రధానకారణంగా మారిందని పోలీసులు పేర్కొంటున్నారు. నిత్యం జరుగుతున్న ఈ ప్రమాదాలతో యువకులతోపాటు పాదచారులు కూడా ప్రమాదాలకు గురవుతున్నారు. దీంతో జిల్లా, డివిజన్, మండల, మున్సిపాలిటీలు, గ్రామీణ, రాష్ట్ర, జాతీయ రహదారులపై పోలీస్ యంత్రాంగం విస్తృత తనిఖీలు చేపడుతున్నారు. దీంతో వాహన దారుల్లో జవాబుదారీ తనాన్ని పెంచేందుకు ట్రాఫిక్ పోలీసులు ఇప్పటికే చర్యలు ప్రారంభించారు. ట్రాఫిక్ నిబంధనలు మరింత కఠినతరం చేయాలని ఉన్నతాధికారులు నిర్ణయించారు. ఇప్పటికే మద్యంసేవించి వాహనం నడిపేవారిపై చర్యలు తీసుకోవడమే కాకుండా, జరిమానాలతో పాటు కేసులు బనాయించి జైలుకు పంపుతున్నారు. వాహనం నడిపేటప్పుడు లైసెన్స్, ఆర్సీ, పొల్యూషన్, ఇన్సూరెన్స్, హెల్మెట్ లేకుంటే భారీగా జరిమానాలు విధిస్తున్నారు. ఈ చలాన్ ద్వారా నేరుగా వాహనం యజమాని ఇంటికి తాఖీదులు అందేలా చర్యలు తీసుకొంటున్నారు. వాహనదారుల్లో మార్పులు వచ్చేందుకు పోలీసులు సలహాలు, సూచనలు, అవగాహన సదసులు చేపట్టారు. అయినా వాహనదారుల్లో మార్పు రాకపోవడంతో ట్రాఫిక్ పోలీసులు నిబంధనలు అతిక్రమించిన వారిపై కొరడా ఝులిపిస్తున్నారు.

**- నిరంతర ప్రక్రియగా తనిఖీలు..:**

గతంలో పోలీసులు నామమాత్రం తనిఖీలు మాత్రమే చేపట్టేవారు. ప్రభుత్వ ఆదేశాలమేరకు తనిఖీల ప్రక్రియ నిరంతరం కొనసాగుతోంది. జనగామ జిల్లాలో ఎక్కడ చూసిన బ్రీత్ ఎనలైజర్లతో పోలీసులు నిత్యం తనిఖీలు నిర్వహిస్తుండంతో మందుబాబులు వాహనం నడుపాలంటేనే జంకుతున్నారు. పండుగలకు పబ్బాలకు బంధువుల ఇళ్లకు వస్తే వారికి మర్యాదలు చేయలంటేనే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నిరంతర తనిఖీలతో మందుబాబుల ఆగడాలు కొంతమేర నిరోదించబడుతున్నట్లు పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి.

**- చాలన్ నేరుగా ఇంటికే..:**

వాహనం నడుపుతూ సిగ్నల్ జంప్‌చేసినా... వాహనంపై త్రిబుల్ రైడింగ్ చేసినా... కారునడిపే సమయంలో సీట్‌బెల్ట్ పెట్టకుండా డ్రైవింగ్ చేసినా... ఫొటోతో సహా పూర్తి ఆధారాలతో ఈ-చలాన్ వాహన దారుని ఇంటికి వస్తుంది. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రధాన పట్టణాలు, మండలకేంద్రాలు, గ్రామీణప్రాంతాలు అనే తేడాలేకుండా ట్రాఫిక్ పోలీసులు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కొరడా ఝులిపిస్తున్నారు. నగరంలోని ప్రధాన కూడళ్లు, రహదారులు, మూలలు తిరుగుడు ప్రాంతాలు, జనం అధికంగా ఉండే ప్రాంతాల్లో సైతం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పోలీస్ కంట్రోల్ రూంతోపాటు పోలీస్‌స్టేషన్లకు అనుసంధానం చేశారు. ఈ విధంగా అనుసంధానం చేయడంతో జిల్లాలో ఏ మూలన వాహనదారులు తప్పిదం చేసినా.. సులువుగా పోలీసులు ఆధారాలతో గుర్తించడానికి అవకాశం ఉంటుంది. వాహనం నడిపే ముందు మద్యంసేవించ వద్దని పోలీసులు సూచనలు చేస్తున్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి

**-వసతి గృహంలో మౌలిక వసతులు కల్పించాలి**

**దుగ్గొండి, అక్టోబర్ 11, ప్రభాతవార్త**



విద్యార్థులకు మెనూ ప్రకరం పౌష్టికాహారం అందేవిధంగా చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద అన్నారు. మండలంలోని గిర్నిబావి మహాత్మజ్యోతిబాపూలే గురకుల పాఠశాలను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వసతి గృహంలో



మౌలిక వసతులు కల్పిస్తున్నారని అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. తరగతి గదుల నిర్వాహణ, హాజరు పట్టికలను కలెక్టర్ పరిశీలించారు. డైనింగ్ హాల్, తరగతి గదులను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు తాజా కూరగాయాలు, పండ్లు పెట్టాలన్నారు. నాణ్యత ప్రమాణాలు లోపించకుండా చూడాలన్నారు. వసతి గృహంలో అమర్చిన ఫిర్యాదుల పెట్టెను తెరచి ఫిర్యాదులను పరిశీలించారు. సైన్స్ ల్యాబ్ కావాలని విద్యార్థులు కోరగా వెంటనే ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్దం చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు చదువుతో పాటు అన్ని





రంగాల్లో ముందుండా లన్నారు. విద్యార్థులకు బాస్కెట్ బాల్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి పుష్పలత, మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, ఎంఆర్వో రాజేష్‌రావు, ప్రిన్సిపాల్ ఒదెల మల్లయ్య, రావుల రణదీర్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ చల్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి పుత్రికకు కరువైన లక్ష్మీకటాక్షం..!

**- దాతలు ముందుకు రావాలి**

**తరిగొప్పుల, అక్టోబరు 11 ప్రభాతవార్త :**





చదువులతల్లికి పేదరికం అడ్డొచ్చింది.... నిరుపేద దళిత కుటుంబంలో పుట్టి సర్కార్, ప్రభుత్వ బడుల్లోనే చదివి ఎంబీబీఎస్ సీటు సాధించింది... ఇప్పటివరకు అంతా బాగానే ఉన్నా మెడికల్ కళాశాలలో ఫీజు కట్టడానికి డబ్బులు లేక అయోమయంలో పడింది.... దీంతో ఎవరైనా దాతలు తనకు సహకారం అందించాలని వేడుకుంటున్నది. జనగామ జిల్లా తరిగొప్పుల మండలం బొంతగట్టు నాగారం గ్రామానికి చెందిన ఇరుగు మెరినా.... కష్టపడి చదువుకొని హైదరాబాద్ పఠాన్‌చెరు మహేశ్వర మెడికల్ కళాశాలలో సీటు సాధించింది. మెరినా తండ్రి కనకయ్య స్థానికంగా కూలీ నాలీపనులు చేసుకుంటూన్నాడు. తనతల్లి లక్ష్మీ అనారోగ్యంతో మరణించింది. తండ్రి కనకయ్య వృద్ధుడు అయినప్పటికి చేతనైనా చిన్న చిన్న కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటు కుతురు మెరినాను చదివిస్తున్నాడు. కాగా, మెరినా పదోతరగతి వరకు (ఎంజేపీబీసీ) మహాత్మా జ్యోతి రావు పూలె పెంబర్తి గ్రామంలో ఉన్నత పాఠశాలలో పూర్తిచేసి ఇంటర్ మీడియట్ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కాలేజ్ మడికొండలో చదువుకొని 967 ఉన్నత మార్కులతో ఇంటర్‌లో ఉత్తీర్ణత సాధించింది. నీట్‌లో మంచిర్యాంక్ రావడంతో మెడికల్ కౌన్సెలింగ్‌లో పఠాన్ చెరు మహేశ్వర వైద్య కళాశాలలో సీటు లభించింది. మెడికల్ కళాశాల ఫీజుకు హాస్టల్ ఫీజు, ఇతర ఖర్చులు చాలా డబ్బులు అవసరం ఉన్నదని, తమది నిరుపేద కుటుంబం అని, రేకుల రూములోనే తన తండ్రితో కలిసి నివసిస్తున్నానని, మెడికల్ కోర్సు పూర్తి చేయడానికి డబ్బులు లేవని ఎవరైనా దాతలు ఆదుకొని తన వైద్యచదువుకు సహకారం అందించాలని మెరినా ఈసందర్భంగా కోరారు. మెడికల్ కోర్సు పూర్తి అయ్యాక పేదలకు సేవలందించడమే లక్ష్యంగా వైద్యవృత్తిని ఎంచుకున్నట్లు మెరినా తెలిపింది. దాతలు ఎవరైనా ముందుకు వచ్చినట్లయితే 9652409042 ఈ నంబర్ లో సంప్రదించాలని కోరారు.

# దొంతి మాధవ రెడ్డిని పరామర్శించిన మంత్రులు ఉత్తమ్, సీతక్క

**దొంతి కాంతమ్మ చిత్రపటానికి పూలమాల వేసిన మంత్రులు**

**హన్మకొండ బ్యూరో.అక్టోబర్ 11. ప్రభాత వార్త.**

నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, ఎఐసిసి సభ్యులు దొంతి మాధవ రెడ్డి తల్లి దొంతి కాంతమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా నేడు హన్మకొండ నివాసం నందు రాష్ట్ర భారీ నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖల మంత్రివర్యులు శ్రీమతి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క ) ఎంపీలు, ఎమ్మెల్సీలు, సహచర ఎమ్మెల్యేలతో కలిసి పరామర్శించి నారు. వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజుముందుగా హన్మకొండ విచ్చేస్తున్న రాష్ట్ర భారీ నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి మడికొండ నందు కండువా కప్పి నన్ను స్వాగతం పలికిన ఎమ్మెల్యే నాగరాజు అనంతరం దొంతి మాధవ రెడ్డి నివాసం నందు బనకచర్ల కాళేశ్వరం ప్రాజెక్టు మీద మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, సీతక్క, నిర్వహించిన మీడియా సమావేశంలో ఎంపీలు, ఎమ్మెల్సీలు, సహచర ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్నారు....ఈ కార్యక్రమంలో పలు కార్పొరేషన్ చైర్మన్లు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ రాష్ట్ర జిల్లా మండల డివిజన్ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

